వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 1, మే 2025 | 16 పేజీలు


### ఎస్ ఎస్ సి ఫలితాల్లో

# అంచనాలను అధిగమించిన షైన్ విద్యార్థులు



2లో..

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : కార్పొరేట్ విద్యా సంస్థలను తలదన్నేలా విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరు పొందిన షైన్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి 2025 ఫలితాల్లో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి తలమానీ కంగా నిలిచారని షైన్ విద్య సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఎస్ఎస్ఎస్సి 2025 ఫలితాల విడుదల సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుమార్ యాదవ్ మాట్లాడారు. పదవ తరగతి ఫలితాల్లో మా షైన్ విద్యార్థులు బి ఆదిత్య 588 మార్కులు, జి జ్ఞాన్ దీప్ 580 మార్కులు, హాసిని 579 మార్కులు, సాయి శ్రీ 577 మార్కులు, మణి చందన 576 మార్కులు, కార్తీక త్రిశక పటేల్ 575 మార్కులు సాధించారని అలాగే 570 మార్కులకు పైగా 23 మంది 560 మార్కులకు పైగా 53 మంది 550 మార్కులకు పైగా 92 మంది 1500 మాటలకు పైగా 371 మంది సాధించారని తెలిపారు.

### ఎస్ఎస్సి 2025 పరీక్ష ఫలితాల్లో

# ఎస్ఆర్ స్కూల్స్‌విద్యార్థుల విజయభేరి



D. DEEKSHITH REDDY (586/ 600)
HT.NO. 2513100052


SAKKARA SHIVA PRIYA(586/600)
HT.NO. 2504105992


S. MANASWINI (585 /600)
HT.NO.2513101076

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : ఈరోజు విడుదల చేసిన ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో ఈ సారి కూడా జిల్లాలో మరియు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ఈ సంవత్సరం మరోమారు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఇంతటి విజయానికి కారణం క్రమశిక్షణతో కూడిన విద్యా పటిష్టమైన..

2లో..

# ఎస్ఎస్‌సి 2025 పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ స్కూల్స్‌విద్యార్థుల విజయభేరి

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :**
ఈరోజు విడుదల చేసిన ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలలో ఈ సారి కూడా జిల్లాలో మరియు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ఈ సంవత్సరం మరోమారు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఇంతటి విజయానికి కారణం క్రమశిక్షణతో కూడిన విద్యా పటిష్టమైన పాఠ్య ప్రణాళిక మరియు అంకిత భావం కలిగిన ఉపాధ్యాయ బృందం.

Sl. No.
NAME OF THE STUDENT
HALL TICKET NO.
TOTAL
1. SAKKARA SHIVA PRIYA
2504105992
586/600
2. D DEEKSHITH REDDY
2513100052
586/600
3. SMANASWINI
2513101076
586
4. MANI VARDHAN
2509101294
584
5. SHIVA CHARAN
2509101296
584
6. V HASINI
2505105468
584

ఇప్పటివరకు 580 కి పైగా మార్కులు 23 పైగా విద్యార్థులు సాధించి రాష్ట్రంలో శ్రీశ్రీ విజయపథాన్ని ఎగురవేసారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణ పరుస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ మరియు సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నాము. మా విద్య సంస్థలలో పోటీ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా శ్రీశ్రీది విద్యార్థులకు IIT , MEDICAL FOUNDATION లో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది.

విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి గాను ఒక బృహత్తరమైన పద్ధతిలో శ్రీశ్రీలీని స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాము. ఈ అఖండ విజయాన్ని సాధించి విద్యార్థులను, ప్రోత్సహించిన వారి తల్లితండ్రులను మరియు అధ్యాపక బృందానికి శ్రీశ్రీ విద్యా సంస్థల అధినేత శ్రీ వరదారెడ్డిగారు, డైరెక్టర్లు శ్రీ మధూకర్ రెడ్డిగారు మరియు శ్రీ సంతోష్ రెడ్డిగార్లు అభినందనలు మరియు శుభాకాంక్షలను తెలియజేశారు.


D. DEEKSHITH REDDY (586/ 600)
HT.NO. 2513100052


SAKKARA SHIVA PRIYA(586/600)
HT.NO. 2504105992


S. MANASWINI (585 /600)
HT.NO.2513101076


MANIVARDHAN(584/600)
HT.NO. 2509101294


SHIVA CHARAN (584/600)
HT.NO. 2509101296


V. HASINI (584/600)
HT.NO.2505105468

# పుష్కర మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**పనులను వేగవంతం చేసేందుకు కూలీల సంఖ్యను పెంచాలి..**
**అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**
**కాళేశ్వరంలో జరుగుతున్న పుష్కర అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు**

**కాళేశ్వరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**
పుష్కర మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన కాళేశ్వరంలో వివిఐపి ఘాట్, గోదావరి ఘాట్, 100 గదుల సత్రం మరియు వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని



సూచించారు. సమయం చాలా తక్కువగా ఉందని, ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు



పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేసేందుకు కూలీలను పెంచాలని సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఎరువులు పురుగుమందుల షాపుల దందా...

**ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మనీ లాండరింగ్ పాల్పడుతున్న గిరిజనేతర వ్యాపారులు...**
**మన్యంలో ఆర్థిక దోపిడీకి పాల్పడి లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్న ఎరువులు పురుగుమందుల వ్యాపారులు.**
**గిరిజనేతరుల ఎరువుల పురుగు మందుల షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తాటి.నాగరాజు.**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త:**
ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వ్యాపారంతో అమాయక ఆదివాసీలను, చిన్నకారు, సన్నకారు రైతులను ఆర్థికంగా దోచుకుంటున్న గిరిజనేతర వ్యాపారస్తుల అక్రమాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి.నాగరాజు మండిపడ్డారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ !! బి గెస్ట్ అతిథి గృహంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉయిక గోపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి.నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్, 1/70 చట్టానికి విరుద్ధంగా నూగూరు వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఏజెన్సీ చట్టాల నిబంధనలను ఉల్లంఘించి గిరిజనేతరులకు అధికారులు ఎరువుల, పురుగు మందులు, విత్తనాల విక్రయాల షాపులకు లైసెన్సులు ఎలా ఇచ్చారని తాటి.నాగరాజు అధికారులను ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో సొంతంగా వ్యవసాయానికి పెట్టుబడి పెట్టలేని రైతులను గిరిజనేతర వ్యాపారులు పిలిచి పెట్టుబడి పెడతామని మీరు వ్యవసాయం చేసుకోమని ముందుగానే నగదు ఇచ్చి వ్యవసాయ చేయించి ఎరువుల, పురుగు మందులు, విత్తనాలు ఇచ్చి పెట్టుబడి పెట్టి ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అధిక ధరలకు విక్రయిస్తూ, ఎరువుల షాపుల్లో ఉన్న తెల్లనోట్ పుస్తకాలలో ఏజెన్సీ ప్రాంత చట్టాలను కాలరాస్తూ అధిక వడ్డీతో లెక్కలు రాసుకొని పంట పండకపోయిన, పండిన పంటకు మద్దతు ధర లేక నష్టపోయిన రైతులకు గిరిజనేతర ఎరువుల షాపుల యజమానులు తెల్ల కాగితాలలో రాసిన దానికంటే అధికంగా చక్రవడ్డీ వేసి గిరిజన ప్రాంత రైతులకు డబ్బులు మిగలకుండా దోచుకొని వారి ఆర్థిక ఎదుగుదలకు గొడ్డలి పెట్టుల మారారని తాటి.నాగరాజు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారాలు లేకపోయినా రైతులను మోసగించి పెట్టుబడి పేరుతో ఎరువులు ఇచ్చి



రైతులు నిండా ముంచిన ఎరువుల షాపుల్లో, వాటి యజమానులు వారికి అధిక లాభం వచ్చేలా ఉన్నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నకిలీ పురుగు మందులు ఇవ్వడం వల్ల పంట పండక రైతులకి తీవ్రమైన నష్టం కలిగించిన గిరిజనేతరుల ఎరువుల షాపుల యజమానుల పై క్రిమినల్ కేసు పెట్టి లైసెన్సులను రద్దు చేయాలని తాటి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యదర్శులు బొగ్గుల.సమ్మయ్య, శ్యామల.వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్టి గౌరవ అధ్యక్షులు పీర్ల.మల్లికార్జునరావు, శ్యామల.ప్రసాద్ కుర్సా. రామకృష్ణ, మడకం. సమ్మయ్య, శ్యామల.లక్ష్మయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో అంచనాలను అధిగమించిన షైన్ విద్యార్థులు



**మొదటిపేజీ తరువాయి**
ఈ ఫలితాలు త్రినగరంలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో షైన్ విద్యాసంస్థలను అగ్రస్థానంలో నిలిపారని మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరినీ అధ్యాపకులను అభినందించారు. దేశంలోని ప్రతిష్టాత్మకమైన కళాశాలలో విద్యార్థులు ఉన్నారని దానికి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన కారణమని డైరెక్టర్ పి రాజేంద్రకుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మానసిక వికాసం విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తూ నూతన సమాజ నిర్మాణమై చైన్ విద్యాసంస్థల లక్ష్యమని డైరెక్టర్ మూగల రమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జె శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ బి రాజకుమార్, ఈ విశాల్ ,ప్రగతి రెడ్డి, కవితా రాణి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**-మంత్రి సీతక్కకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతి**



**బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని బుధవారం రాష్ట్ర మంత్రి సీతక్కకు తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, బయ్యారం మండల అధ్యక్షుడు అలెం కృష్ణల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడా కార్పోరేట్ శక్తులకు ఖనిజ సంపదను అప్పగించడానికి అడవుల్లో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయించడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారు 20వేల మందితో ఆదివాసి గిరిజనులను అతికిరాతరంగా చంపడం న్యాయసూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్‌ల ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 80శాతం మంది పేద ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై నిర్భందాన్ని ప్రయోగిస్తూ చంపివేస్తున్నారన్నారు. ఒక పక్క శాంతి చర్చలు జరుపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ అడవులను ఖాళీ చేసి దోపిడిదారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ, అమిత్‌షా పాలన సాగిస్తున్నారని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కార్మికుల పక్షపాతికేంద్రం తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ వి ప్, దాస్యం వినయ్ భాస్కర్

*ఏప్రిల్ 30, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులతో కలిసి బుధవారం రోజున విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం మే నెల మొత్తం మీ కార్మిక మాస ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది కూడా మే నెల మొత్తం కార్మిక మాసోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల చట్టాల పై అవగాహన కల్పిస్తూ... హక్కుల సాధనకై ఉద్యమించనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. కరోనా కాలంలో సంఘటిత అసంఘటిత, రంగాల కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, నాయకుడు కేవలం కేసీఆర్ గారిని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, బీమా సౌకర్యం, నైపుణ్య శిక్షణను సైతం లో అందించడం జరిగిందని వివరించారు. ప్రతి ఏటా కార్మిక మాసోత్సవాల్లో భాగంగా కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్మిక మాసోత్సవాల సందర్భంగా... మేడే రోజున వాడ వాడల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో అన్ని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం సైతం సదస్సును నిర్వహిస్తామని అన్నారు. కార్మికులకు కో ఆపరేటివ్ సొసైటీల ప్రాముఖ్యతను తెలిపి సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ 20 తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సర్వతిక సమ్మె జయప్రదం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 150 కి పెంచి... రోజు కూలి 350 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నిక హామీలు అయిన అంగన్వాడీ, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం బాకీ ఉన్న పెండింగ్ బిల్లులను సైతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల కటాఫ్ తేదీ 2014 తొలగించి... కొత్త పెన్షన్లను అందించాలి. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలి, భవన నిర్మాణ బోర్డు... కార్మికుల పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి. గిగ్ వర్కర్స్ కు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశం లో కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కాటాపూర్ రాజు, రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ, తేలు సారంగపాణి, రఘు, అరుణ్, రఘుపతి రెడ్డి, సిద్ధిక్, రవి, జయరాం, బాబు, రామ్మూర్తి, నరహరి, బిక్షపతి, కొండల్ రెడ్డి, సునిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సమ్మె సైరన్.. మే 7 నుంచి బస్సులు బంద్..!!

### తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది

### మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నాం

### ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న

*ఏప్రిల్ 30, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

మే 7 నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న అన్నారు. ఆర్టీసీ సమ్మె పై నారాయణగూడలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కార్మిక సంఘాలు సమ్మె వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న... మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు సిద్దమైనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలి. మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలి. సమ్మెకు ముందు ఆర్టీసీ కార్మికులు మే5 న కార్మిక కవాతు చేపడుతున్నాం. ఆర్టిసి కళ్యాణ మండపం నుంచి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు ఉంటుంది. మే 7 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె కు వెళ్ళబోతున్నం. కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జెఏసిలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదు . యూనియన్ లకు అతీతంగా అందరు సమ్మెకు కలిసి రావాలి. సీఎం త్వరగా ఆర్టీసీ విలీనాన్ని చేపట్టాలి. ఆర్టీసీలో ప్రజాపాలన చేయాలని కోరుతున్నాం. ప్రైవేటీకరణకు మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలి. 2021 వేతన సవరణ చేయాలి, పెండింగ్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఆర్టిసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో ఆర్టిసి విలీన ప్రక్రియ చేపట్టాలి. ఆర్టీసీలో 16 వేల మంది రిటైర్ అయిన కార్మికుల స్థానంలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. సీఎం వెంటనే ఆర్టీసీలో నెలకొన్న సమస్యల పై తమ వైఖరి తెలపాలి అని డిమాండ్ చేశారు.!!సమ్మె ఆగదు: ఆర్టీసీ జెఏసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డిఆర్టీసీ కార్మికుల సమస్యలపై మే 7 న సమ్మె కు వెళ్తున్నాం. ఇప్పటికే లేబర్ కమిషన్ కు సమ్మె పై లేటర్ ఇచ్చాం. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే 7వ తేది నుంచి సమ్మె జరుగుతుంది. సీఎం ఆర్టీసీ పై మీ వైఖరి చెప్పండి, మా సమస్యలను పరిష్కరించండి. చిత్త శుద్ధి ఉంటే మిగతా అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి . ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, ప్రైవెట్ బస్సులను నడపొద్దు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకిచ్చిన హామీల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. సంస్థలో పారిశ్రామిక అశాంతి కలగకుండా చూడాలని జేఏసీకోరుతోంది.

## పదవ తరగతి ఫలితాల్లో శివాని విశ్వరూపం

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త*

బుధవారం ప్రకటించిన ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో శివాని గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివాని హై స్కూల్ మరియు బేబీ సైనిక్ హై స్కూల్ విద్యార్థులు మంచి మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా శివాని గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ టి ,స్వామి డైరెక్టర్లు జి సురేందర్ రెడ్డి, వి చంద్రమోహన్, టి రాజు ,ఎన్ రమేష్ మురళీధర్ సంతోష్ రెడ్డి తదితరులు మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ శివాని హై స్కూల్ విద్యార్థులకు క్రమశిక్షణాయతమైన విద్యతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించుటకు ప్రత్యేక కోచింగ్ ఇస్తామని మా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అధ్యాపకులు కూడా నిరంతరం విద్యార్థులతో మమేకమై నాణ్యమైన విద్యను అందిస్తారని తెలిపారు. ఈరోజు ప్రకటించిన ఫలితాల్లో రుద్రోజు శ్రేష్ట 577 మార్కులు, దివిజ 569 శ్రీ నిత్య 553 అంచూరి మనస్వి 551, కుంట మనోజ్ 546 ,భూపతి అశ్విత రెడ్డి 545, మైసా సహస్ర రాగశ్రీ 543, మణిదీప్ రెడ్డి 539, వల్లాల ప్రణయ్ 539 అల్వాల దీవాన్ కుమార్ 538 మార్కులు సాధించి శివాని విద్యాసంస్థల ప్రతిష్టను పెంచారని విద్యార్థులు అభిమానించారు. కార్యక్రమంలో శివాని విద్యాసంస్థల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్ర గాయాలు

### -భర్త మృతి... భార్య సీరియస్

*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు కాగా ఈ ఘటనలో భర్త మృతిచెందగా భార్య సీరియస్ ఉంది. ఈ సంఘటన మండలంలోని లక్నెపల్లి సమీపంలో బుదవారం సాయంత్రం చోటు చేసుకుంది. దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన కపాటి నాగేందర్(55)ఆయన భార్య స్వరూపతో కలిసి టూవిలర్‌పై నర్సంపేటకు పోతున్నాడు. ఈ క్రమంలో నర్సంపేట వైపు పోతున్న ఓమిని వాహనం టైర్లు పెలడంతో టూవిలర్‌కు డీకొట్టింది. ఈ క్రమంలో ఎడమ కాలు తొడ నుజ్జు నుజ్జు కాగా ఊపరితిత్తులకు భలమైన గాయాలు అయ్యాయి. స్వరూపకు కాలు చెయ్యి విరగడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించగా నాగేందర్ మృతిచెందాడని సీరియస్‌గా ఉన్న స్వరూపను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## పోలీసులను దుర్భషాలాడిన వ్యక్తిపై కేసు నమోదు..రిమాండ్ కు తరలింపు

*ఐనవోలు,ప్రభాతవా*

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఇష్ట రీతిన దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తర లించినట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఎ స్సై తెలిపిన వివరాల ప్రకారం పంతిని గ్రామానికి చెందిన చిర్ర శ్రీని వాస్ మంగళవారం రాత్రి 100కు డయల్ చేయగా పోలీస్ పెట్రోలింగ్ కారులో సిబ్బంది ఘటన స్థలానికి వెళ్లారు. అదే గ్రామానికి చెందిన బం డి రవి ఇంటికి వెళ్లి గొడవకు గల కా రణం అడుగుతున్న పోలీసులపై ఇష్ట రీతిన నానా బూతులు తిట్టా డు. ఈ మేరకు బుధవారం ఉద యం రవిని పోలీస్ స్టేషన్ కు తీసు కువచ్చి అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## వాయిద్య కారుడు మోహినుద్దీన్ మృతి

*ఐనవోలు,ప్రభాతవా*



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సన్నాయి వాయిద్య కారుడు ఎండి. మోహినుద్దీన్ గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆలయంలో 24 సంవత్సరాలుగా ఆయన సన్నా యి వాయిద్యన్ని మోగిస్తూ సేవలందించారు. కాగా ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రా వు మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

### పదవి విరమణ పొందిన ఎస్ ఈ. పర్యవేక్షకులకు సన్మానం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం పదవి విరమణ పొందుతున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రవీణ్ చంద్ర, పర్యవేక్షకులు బి. రవీందర్ లకు బల్దియా, జే ఏ సి సంయుక్త ఆధ్వర్యం లో జిడబ్ల్యూ ఎంసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్, కమిషనర్ హాజరై శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రవీణ్ చంద్ర జీ డబ్ల్యూ ఎం సి లో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా బల్దియాలో మూడున్నర సంవత్సరాలు సమర్థవంతంగా సేవలు అందించారని కితాబిచ్చిన మేయర్ పదవి కి మాత్రమే విరమణ ఉంటుందని సేవకు కాదని సామాజిక సేవలో కొనసాగాలని అన్నారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియాలో మంచినీటి సరఫరా, ఇంజినీరింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేశారన్నారు. వారి 38 సంవత్సరాల నిర్విరామ సేవలను తోటి అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎస్ ఈ, ప్రవీణ్ చంద్ర, పర్యవేక్షకులు రవీందర్ లను ఉన్నతాధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఎస్ ఈ కి బల్దియా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో రూపొందించిన సన్మాన పత్రాన్ని మేయర్ చేతుల మీదుగా ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి లక్షీ ్మ గణేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సెక్రెటరీ అలివేలు, జె ఏ సి అధ్యక్షులు బొట్ల రమేష్ కార్యవర్గ సభ్యులు బాకం సంతోష్ రాజరపు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కాటారం వార్త

# ఆర్థిక నేరాలను కట్టడి చేయడం నేటి అవసరం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు**

**చెక్ బౌన్స్ కేసులను పెద్దమొత్తంలో పరిష్కారానికి కృషి చేయాలి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించాలనే ఉద్దేశంతో జూన్ 9 నుండి 14వ తేదీ వరకు నిర్వహించబోయే స్పెషల్ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున పరిష్కారం చేసేందుకు కృషి చేయాలనీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. బ్యాంకులలో మరియు కోర్టులలో పెండింగులో ఉన్నటువంటి చెక్ బౌన్స్ కేసులను పరిష్కారం చేయడానికి బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులు కలిసిరావాలని అన్నారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడం నేటి అవసరం అని జడ్జి తెలిపారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అ ఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి. శ్రావణ్ రావు, సీనియర్ న్యాయ వాదులు మెరుగు రవీందర్, స్పెషల్ పి.పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, సి.హెచ్. రాజేందర్, కే.కవిత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక , ఏ. జి. పి. ఇందరపు శివకుమార్, రేగుల రాకేష్, భూక్య రమేష్ నాయక్, ఎస్. బి. ఐ మరియు ఐ. సి. ఐ.సి. ఐ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ జాదరావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

*కాటారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జాదరావుపేట వద్ద కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభోత్సవం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశ వర్ధన్ రావు, మరియు డైరెక్టర్ బండి రమేష్, రైతులు రాజయ్య, సమ్మయ్య, రాజు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలకు ప్రాతినిధ్యం వహించిన మహానుభావుడు బసవేశ్వరుడు

**బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని శైల ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



బుధవారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ అధికారి శైలజ బసవేశ్వరునికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూశ్రీ బసవేశ్వరుడు భారతదేశంలో సమానత్వానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించిన మహానుభావుడని కొనియాడారు. బసవేశ్వరుడు సిద్ధాంతంతో శ్రమకు గౌరవాన్ని, నైతికతను, సమాజంలో ఉన్న సాంఘీక అసమానతలు రూపుమాపడానికి సమాన హక్కులను ప్రతిపాదించారని అన్నారు. బసవేశ్వరునికి సేవలు నేటి తరాలకు తెలియాలనే లక్ష యంతో ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. వీర శైవ లింగయత్ మరియు వివిధ కుల సంఘాల నాయకులు, వివిద కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

*కాటారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మహాత్మ జ్యోతిభా పూలే బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రంలో ప్రవేశలకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. గట్టయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో మే 12 లోగ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపీసీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు

## పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ ప్రభంజనం

**574 మార్కులతో టాపర్ గా సిరిచంద**

**500 మార్కులకు పైగా 30 మంది విద్యార్థులు**

*కాటారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*










పదో తరగతి ఫలి తాలలో మండ ల కేంద్రం లోనీ ఆదర్శ హై స్కూల్ ప్రభం జనం సృష్టించి ంది. 574 మార్కు లతో సిరి చందన స్కూల్ టాపర్ గా, మండల సెకండ్ టాపర్ గా నిలిచింది. 30 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. సాయి చరణ్య 565, అమూల్య 558, అనిల్ 554, గోవర్ధన్ 551, సాయి కార్తీక్ 549, అభిరామ్ 549, మైతన హర్షిని 547, అభినవి 547, అక్షి త్ 546, వైష్ణవి 542, అద్నాన్ 536, సాగర్ 535, సింధుశ్రీ 535, స్పందన 533, అరుణ 533, రిషిత 525, రసజ్ఞ 522, శ్వేత 522, రోహిత్ 520 లతో పాటు మరో 10 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు. టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు.

## 98.5 శాతం ఉత్తీర్ణత సాధించిన మోడల్ పాఠశాల విద్యార్థులు

*గణపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల టాపర్ గా కీర్తన 542, నాగపూరి సాయి శివాని, రితికలు 538 సమాన మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. పదో తరగతి పరీక్షకు 66 మంది విద్యార్థులు హాజరు కాగా65 మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.ఉత్తీర్ణత 98.5 శాతం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినిలను మోడల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.




## ఉద్యోగ విరమణ కార్మికునికి సన్మానం

*భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ప్రాంతీయ వైద్యశాలలో సీనియర్ వార్డ్ అసిస్టెంట్ దామెర, సదయ్య పదవి విరమణ సందర్భంగా భూపాలపల్లి ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి,గారి ఆధ్వర్యంలో సదయ్య, గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. జనరల్ సెక్రెటరీ పసునూటి,రాజేందర్, బ్రాంచ్ సెక్రటరీలు చిప్పకుర్తి, రమేష్, బొడ్డు అశోక్, మహిళా అధ్యక్షురాలు మద్దినేని, శేషారత్నం, ఫిట్ సెక్రెటరీ మెహబూబి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ శశి, సీనియర్ స్టాఫ్ నర్స్ జీవా కుమారి, గారు సీనియర్ స్టాఫ్ నర్స్ రజిత, రామ్ చందర్, విద్యాసాగర్, కప్పల కుమారస్వామి, శ్యామల, రమేష్, శ్రీనివాస్, ధర్మేందర్, దుర్గా ప్రసాద్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కేంద్ర్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

మండలంలోని అప్పయ్యపల్లి సీతారాంపూర్ గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఏసి చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ అప్పయ్య పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొడారి రవి మాజీ సర్పంచ్ దోమల రవీందర్ పిడిశెట్టి దేవేందర్ ఎలుకపెల్లి రమేష్ ప్రభాకర్ రెడ్డి కొప్పుల దేవేందర్ దోమల ఓదెలు ఐకెపి ఇన్చార్జి కాసర్ల రమ సాంబలక్షి ్మ గుండు సుగుణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు



# సమస్యల వలయంలో గ్రామాలు!!

## నిధులు లేక విలవి!!

## పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్లు!!

## నిలిచిన కేంద్ర నిధులు!!

## ఎన్నికలే శరణ్యం

*( పరకాల ప్రభాత వార్త)*

గ్రామాలలో సమస్యలు విలయతాండవము చేస్తున్నాయి. ఎక్కడి చెత్త అక్కడనే ఉంటుంది. మురుగు కాల్వలు కంపు కోడుతున్నాయి. వీధి లైట్లు వెలుగక ఎన్నో కాలనీలు చీకట్లో మగ్గుతున్నాయి. రోడ్డు ఊడ్వడం లేదు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యం అడుగంటి పోయింది. గ్రామ పాలన అనేది లేకుండా పోయింది. గ్రామంలో చెత్త తీసుకు పోవడానికి ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కార్యదర్శులు ఇబ్బందులు పడుతు చేతులెత్తేస్తున్నారు. తాగు నీటి సరఫరాను ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాప్తం అంటూ వారికే వదిలేస్తున్నారు. వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయడం లేదు. గ్రామాల్లో నామ్ కే వాస్తే అన్నట్లు చెత్త ఇష్టానుసారంగా తీసుకుపోతున్నారు. చాలా కాలనీలకు రావడం లేదని ప్రజలు మొత్తుకుంటున్న వినిపించుకునే వారు కరువయ్యారు. ఇక మిషన్ భగీరథ సిబ్బంది ఇష్టానుసారంగా పని చేస్తున్నారు. ఫలితంగా రోజుల తరబడి నీటి సరఫరాను నిలిచి వేస్తున్నారు. మోటార్లు కాలిపోతే వారం రోజులకు పైగా నీటి సరఫరా నిలిచిపోతుంది. కనీసం అదనంగా మోటార్లు పెట్టుకునే స్థితిలో ఆశాఖ అధికారులు లేరు. గ్రామ పాలక వర్గం ఉంటే ప్రతి మూడు నెలలకు ఓ సారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి సమస్య పరిష్కరించడానికి వీలుండేది. ఇక వాటర్ ట్యాంకును ఎన్నో సంవత్సరాల నుంచి శుభ్రం చేయడం లేదు. ఫలితంగా కలుషిత, ఎర్రబారిన నీటిని వాడుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ట్యాంకు కడిగితే నీరు బటయకు వెళ్లే అవుట్ లేట్ నుంచి మిషన్ భగీరత నీరును ట్యాంకులోకి పంపిస్తున్నారు. దీంతో ట్యాంకు కడిగితే బయటకు కడిగిన నీటిని పంపే మార్గం లేదు. ఈ విషయాన్ని మిషన్ భగీరత అధికారులకు ఎన్నో సార్లు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో పెద్ద దిక్కు లేకుండా పోయింది. నిత్యం ఏదో చిన్నపాటి గొడవ జరిగినా.. గ్రామ సర్పంచ్, ఇతర పెద్దలు సమస్యను తీర్చేవారు. గ్రామ పరిపాలన పూర్తిగా పడకేసింది. ఇండ్ల నిర్మాణం లాంటి నుంచి వచ్చే ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. గ్రామ పంచాయతీల పదవి కాలం ముగిసి ఏడాది దాటినప్పటికి ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలు పెద్ద ఎత్తున నష్టపోతున్నాయి. ఎన్నికలు జరిగి పాలక వర్గం ఉంటే కేంద్ర, రాష్ట్ర నిధులు ప్రతి నిధులు వచ్చేయి. వీటితో గ్రామాలలో మోళిక సదుపాయల కల్పనకు వీలు జరిగేది. ఎన్నికల ఖర్చును చూస్తున్న ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను నష్టపోవాల్సి వస్తుందన్న సత్యాన్ని గమనించడం లేదని పరిశీలకులు అంటున్నారు. గ్రామ పాలన అస్తవ అస్తవస్తంగా మారడానికి ప్రధాన కారణం పాలకవర్గ ఎన్నికలు నిర్వహించక పోవడమే. అయితే ఎస్ కంపోనెంట్ కింద మంజూరైన నిధులతో గ్రామాలలో సిసి రోడ్లను వేయిస్తున్నారు. ఇది తప్పితే ఇతర అభివృద్ధి పనులు మాత్రం అటకెక్కాయి. ఇక ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ఇందుకు గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో లబ్దిదారులను ఎంపిక చేయాలి. దీంతో నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వ ఫలాలు అందడానికి వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఇష్టానుసారంగా ఎంపిక జరుగుతుండడంతో నిజమైన లబ్దిదారులకు అందడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## మర్కజి ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణాశిబిరం ప్రారంభం

*ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం) ఏప్రిల్ 30 :*

జన విజ్ఞాన వేదిక, హన్మకొండ జిల్లా మరియు స్థానిక మర్కజి ఉన్నత పాఠశాల యాజమాన్యం సంయుక్త ఆద్వర్యములో నేడు అనగా 304201న జనవిజ్ఞాన వేదిక విజ్ఞాన వేపవి శిబిరం ప్రారంబించనైనది. 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు సుమారు 50 మంది హాజరయ్యారు. ఈ కార్యమమును కాజీపేట పురుషోత్తం అధ్యక్షులు మరియు రామంచ భిక్షపతి, ప్రధానకార్యదర్శి గార్ల నేత్రుత్వలో భౌతిక శాస్త్రం మెలకువలు అనే అంశంలో సుతారి సురేష్ బోదన మరియు శిక్షణతో మొదటి రోజు శిక్షణ ప్ర్రారబమైనది. నేటినుండి 4 వ తేది వరకు వరకు జరిగే ఈ వేసవి శిభిరంలో భౌతిక, జీవ శ్నాస్త్ర,గణితశాస్త్ర మెలుకువలతో పాటు యోగ, ఓరిగామి పేపర్ కాప్స్, పేంటింగ్, డ్రాయింగ్, మ్యాజిక్ లలో మెలకువలతో పాటు శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్రశ్నోత్తర కార్యక్రమం చేపడు తారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వి రామారావు, జె వి వి బాధ్యులు ప్రా. ఆంజనేయులు డా. శంకర్ నారాయణ, డా. రాములు బూర బిక్షపతి , పరకి పండ్ల వేణు, ఉమా మహేశ్వర్, వకుళాభర్నణ శ్రీనివాస్, ఉపాధ్యాయులు డా. లింగమూర్తి మరియు విర్యార్థుల తల్లితండ్రులు హాజరైనారు. ఈ సందర్భంగా వేసవిలో కృత్రిమ పానీయల తిరష్కరణ, డార్వినిజం కరపత్రాలు, పోస్టర్ ఆవిష్కరించారు.



## పదవి విరమణ ఉద్యోగంలో భాగమే

*హసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

.ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న ప్రతి వ్యక్తి ఏదో ఒక రోజు ఆ ఉద్యోగం నుండి విరమణ తీసుకోవాల్సిందేనని 66వ డివిజన్ హసన్ పర్తి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ అన్నాడు. ములుగు ఎస్సై గా బాధ్యతలు నిర్వహించిన పోరెడ్డి లక్ష్మారెడ్డి సుభద్ర పదవీవిరమణ కార్యక్రమం పాల్గొని శ్రీధర్ లక్ష్మారెడ్డి సుభద్ర ల ను శాలువ తో సత్కరించడం జరిగింది



ఈ కార్యక్రమం ఆయనతో పాటు 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30*

నేడు రాయపర్తి మండలం,కొత్తూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాత్మ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి,బోనం ఎత్తి,ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్న గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని రెడ్డి గారు. గ్రామస్తులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు,అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి గారు మాట్లాడుతూపెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రత్యేక మొక్కలు చెల్లించినట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలిపారు, స్థానిక ప్రజలతో కలిసి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువులను ఆధునీకరించడంతో మత్స్యకారులకు ఉపాధి మెరుపడిందన్నారు, మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఉచిత విద్యుత్ అందించి, మరియు ఆల అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రారంభించిందని,నియోజకవర్గ ప్రజలందరికీ ఏ సమస్యలు ఉన్న నేరుగా తమకు తెలియపరచాలని కోరారు. ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మరియు మండల ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘం సోదరులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..నేడు రాయపర్తి మండలం,కొత్తూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాత్మ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి,బోనం ఎత్తి,ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్న గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని రెడ్డి గారు. గ్రామస్తులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు,అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి గారు మాట్లాడుతూ,పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రత్యేక మొక్కలు చెల్లించినట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలిపారు, స్థానిక ప్రజలతో కలిసి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని,కాంగ్రెస్




## ఎస్ ఎస్ సి ఫలితాల్లో అంచనాలను అధిగమించిన షైన్ విద్యార్థులు

*హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త*

కార్పొరేట్ విద్యా సంస్థలను తలదన్నేలా విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరు పొందిన షైన్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి 2025 ఫలితాల్లో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి తలమానీకంగా నిలిచారని షైన్ విద్య సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఎస్ఎస్ఎస్సి 2025 ఫలితాల విడుదల సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుమార్ యాదవ్ మాట్లాడారు. పదవ తరగతి ఫలితాల్లో మా షైన్ విద్యార్థులు బి ఆదిత్య 588 మార్కులు, జి జ్ఞాన్ దీప్ 580 మార్కులు, హాసిని 579 మార్కులు, సాయి శ్రీ 577 మార్కులు, మణి చందన 576 మార్కులు, కార్తీక త్రిశక పటేల్ 575 మార్కులు సాధించారని అలాగే 570 మార్కులకు పైగా 23 మంది 560 మార్కులకు పైగా 53 మంది 550 మార్కులకు పైగా 92 మంది 1500 మాటలకు పైగా 371 మంది



సాధించారని తెలిపారు. ఈ ఫలితాలు త్రినగరంలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో షైన్ విద్యాసంస్థలను అగ్రస్థానంలో నిలిపారని మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరినీ అధ్యాపకులను అభినందించారు. దేశంలోని ప్రతిష్టాత్మకమైన కళాశాలలో విద్యార్థులు ఉన్నారని దానికి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన కారణమని డైరెక్టర్ పి రాజేంద్రకుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మానసిక వికాసం విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తూ నూతన సమాజ నిర్మాణమై చైన్ విద్యాసంస్థల లక్ష్యమని డైరెక్టర్ మూగల రమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జె శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ బి రాజకుమార్, ఈ విశాల్ ,ప్రగతి రెడ్డి, కవితా రాణి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువులను ఆధునీకరించడంతో మత్స్యకారులకు ఉపాధి మెరుపడిందన్నారు, మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని,గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఉచిత విద్యుత్ అందించి, మరియు ఆల అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రారంభించిందని,నియోజకవర్గ ప్రజలందరికీ ఏ సమస్యలు ఉన్న నేరుగా తమకు తెలియపరచాలని కోరారు. ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మరియు మండల ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘం సోదరులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పాత్ ఫైండర్ విద్యార్థుల ప్రతిభ

*ఐనవోలు,ప్రభాతవార్త*

పదవ తరగతి ఫలితాల్లో పాత్ ఫైండర్ పాఠశాల విద్యార్థులు ఆర్.జ్యోతి 572/600,ఈ.అక్షి త 567/600,జి. సంజయ్





563/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సా ధించినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండి సుభానుద్దీన్ బుధవారం తె లిపారు.ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాల నుం డి మొత్తం 31 మంది విద్యార్థులు హాజరై కాగా 13 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో పాఠశాల మొత్తం 100!! ఉత్తీర్ణత సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచా రని తెలిపారు.ఈ సందర్భంగా ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను పాఠశాల యజమాన్యం డైరెక్టర్ వెంకటేశ్వరరావు,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

## పది ఫలితాల్లో శారదా విద్యార్థుల ప్రభంజనం

*పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)*

పదవ తరగతి ఫలితాలలో పరకాల పట్టణానికి చెందిన శారద గురుకుల విద్యాలయం ఉన్నతపాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా శారదా గురుకుల విద్యాలయం పాఠశాల నిలిచింది. కోనూరు వర్షిత 580, మార్క




మంజునాథ్ 570, తోట వైష్ణవి 565, గ్నడ్డ శ్రావణ్ కుమార్ 556, ఇప్ప సాయి చరణ్ 548, రావుల రణధీర్ 548 మార్కులు సాధించారు. మరో 60 మంది 500 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సన్మానించి ,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే నెంబర్ వన్ పాఠశాలగా నిలవడం జరిగిందని తెలిపారు.ఇలాగే ప్రతి ఏటా విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు మెలైన ఫలితాలు సాధిస్తూ తమకు తామే సాటిగా నిలబడుతున్నామని చెప్పారు.విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఎస్సి లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

*ఐనవోలు,ప్రభాతవార్త*






పదవ తరగతి ఫలితాల్లో ఐనవోలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయ విద్యార్థినిలు ఎన్.సిరి 569 /600,బి.శ్రీనిధి 549/600, జీ.ప్రణవి 537/600, డి.రశ్మిత 523/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ కోటగిరి సునీత బుధవారం తెలిపా రు.కాగా పాఠశాల మొత్తంలో సగానికి పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ సునీతతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

## పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ మేరీస్ ప్రతిభ

*హాసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో గల సైట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మండలంలో





ముందు వరుసలో ఉన్నారు. 33 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అంతేకాకుండా కాసుల రజనీగంధ 563 మార్కులు, వీసం అదితి రెడ్డి 560 మార్కులు, పోలు సాత్విక 559 మార్కులు సాధించి పాఠశాల సత్తాను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 33 మంది పాసై 100!! ఫలితాలను సాధించడమే కాకుండా, 90 శాతం మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావడం సంతోషదాయకమని, ఇందుకు, సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశాడు. అదేవిధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించాడు.

## పదవ తరగతి ఫలితాలలో ఆర్బిట్ ప్రభంజనం

*హాసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త.*

ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపల్, కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపాడు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో ఎం. వినీల్ రెడ్డి 581,టి. సంజనా రెడ్డి 580, ఏ. విశాల్ రెడ్డి 573, ఐ. వర్షిత్ 571 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపాడు.120 మంది విద్యార్థులలో 90 మార్కులు కి పైగా ఇంగ్లీషులో 68, సైన్స్ లో 63, మ్యాథమెటిక్స్ లో 47, సోషల్ లో 40, తెలుగులో 30 మరియు హిందీలో 14 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి డైరెక్టర్ శ్రీమతి హారిక భగవాన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.




## పదవ తరగతి ఫలితాల్లో రాయపర్తి సోషల్ వెల్ఫేర్ విజయకేతనం

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30*

100!! ఫలితాలను సాధించిన విద్యార్థులు.విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం. రాయపర్తి: ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ పాఠశాలల్లోని 80 మంది విద్యార్థినీలకు గాను 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 100!! ఫలితాలను పొందారు. పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను జీ వైశాలి 546 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జి వైష్ణవి 541/600, పి వైష్ణవి 540/600, బి.సనశ్రీ 535/600 .డి వర్షిని తేజ 533/600, కే వైష్ణవి 528/600 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్స్ను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. దీంతోపాటు 500 మార్కులకు పైగా 24. మంది విద్యార్థులు ఫలితాలను సాధించారన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100!! ఫలితాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత అభినందనలు తెలియజేశారు.










## మండల టాపర్ గా వేదవ్యాస విద్యార్థినీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



పదో తరగతి ఫలితాల్లో పేదవ్యాస ప్రభంజనం సృష్టించింది. 2025 పదో తరగతి ఫలితాల్లో స్థానిక వేదవ్యాస ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ పత్తి సిరిచందన 549 మార్కులతో మండల టాపర్ గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమలు తెలిపారు. ఈ సందర్భంగా టాపర్ గా నిలిచిన విద్యార్థులని పాఠశాల యాజమాన్యం అభినందించారు. అదేవిధంగా 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు జి షణ్ముఖ శ్రీ 530, ఎండి అమీనా 524, గుత్తికొండ పవన్ కళ్యాణ్ 523, సాంరోజ్ అహ్మద్ 522, తేజ్ మనోహర్ 516, రామ్ చరణ్ 505, కాసర్ల సింధు 503 మార్కులు సాధించారని, అందరిని పాఠశాల కరస్పాండెంట్ బాషబోయిన జగదీశ్వర్, యాజమాన్యం సభ్యులు సూర్యప్రకాష్, రాజయ్య, ప్రభాకరరావు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ముప్పిడి శ్రావణ్, భూక్య సమ్మయ్య, రామ్మోహన్, రాము, కయ్యుమ్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి నూతన దిశ

– అనిల్ హెల్త్ కేర్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం లోని అనిల్ హెల్త్ కేర్ ఆసుపత్రి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అనిల్ హెల్త్ కేర్ ఆసుపత్రి ప్రారంభం ద్వారా ఈ లక్ష్యం మరింత చేరువవుతుందని పేర్కొన్నారు. అనిల్ హెల్త్ కేర్ ఆసుపత్రిలో ప్రముఖ ఫిజిషియన్ డా. అనిల్ మరియు పీడియాట్రిషన్ డా. దివ్య గార్లు సేవలందించనున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో అనిల్ హెల్త్ కేర్ ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించనుంది. ఈట్టి కార్యక్రమంలో పైడాకుల. అశోక్ పల్లె జైపాల్ రెడ్డి, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ కైరి మొగిలి మరియు ప్రజలుపెద్ద సంఖ్యలో హాజరైనారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు

*ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం) ఏప్రిల్ 30 :*

ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులు 83.33!! ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ ఒక ప్రాకటన లో తెలిపారు. బాలికల్లో 90.9!!, బాలురలో 76.9!! ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల విద్యార్థిని గుర్రం నందిని ప్రథమ స్థానం (522/ 600 ) పుల్యాల శిరోమణి ద్వితీయ స్థానం (466/600) సాధించారని తెలిపారు. కుమారి నందినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో సెంటి మేరీస్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం





విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పసర సెంటిమేరి హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని, ములుగు జిల్లాలో 10 ఫలితాలలో సెంటి మేరీస్ హై స్కూల్ జిల్లాలో రెండుస్థానంగా నిలిచిందని ప్రభంజనం సృష్టించారని సెంట్ మేరీస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్టీఫెన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా నుండి సెయింట్ మేరీస్ స్కూల్ లో 31 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 100!! ఉత్తీర్ణత సాధిస్తూ 573 మార్కులతో జి.సందేశ్. 573,బి. శివ పూజిత లు జిల్లాలో రెండవ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు తెలిపారు. మరియు 550, కి పైబడి మార్కులు ఎనిమిది విద్యార్థులు సాధించగా, 500 మార్కుల పైన 18, మంది విద్యార్థులు సాధించారని వారు తెలిపారు. విద్యార్థిని,విద్యార్థుల ఫలితాలకై సెంట్ మేరీస్ హై స్కూల్ కరెస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఎంతగానో శ్రమించి, 100!! ఫలితాలకై రాత్రి, పగలనక కృషి చేసిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 100!! ఉత్తీర్ణత జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు మన పాఠశాల నుండి సాధించినందుకుగాను విద్యార్థులను అభినందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసినటువంటి ఉపాధ్యా యులను ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ అభినందించారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

పోలీసు బలగాలను వెనక్కి పిలవాలి ,

మావోయిస్టు అనుబంధ సంఘా లతో శాంతిచర్చలు జరపాలి,

పోలీసుకాల్పులతో ఆదివాసీ గూడెంలో భయందోళన,

మాలమహానాడు రాష్ట్ర ఉపాద్య క్షుడు దానుక నర్సింగరావు .



**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 30** ఆపరేషన్ కగార్ ను వెంటనే కేంద్రం నిలిపివేయాలని పలుసంఘాలు కోరుతున్నారు మాల మహనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దానుకనర్సింగరావు విలేకర్లతో మాట్లుడుతూ మావోయిస్టులకు పోలీసులకు జరుగుతున్న కాల్పుల ప్రాంతం ఆదివాసీ గూడెంలు ఉన్నటు వంటి దన్నారు. మావోయిస్టుల ఏరివేత చేస్తె ప్రజాసంఘాలతో ముడిపడి ఉంటుందన్నారు. ప్రశాంతంగా జీవిస్తున్న ప్ర జలను భయభ్రాంతులకు గురిచేసిట్ల వుతుందన్నారు. ప్రజావ్యతిరేఖవిదాలను అవలంబిస్తె కేంద్రానికే నష్టమనేది తెల్సుకోవలన్నారు. గోరుతొపోయేది గొడ్డలిదాక తెచ్చుకున్నవు తుందని తెలిపారు. ప్రజాసంఘాలు, రాష్ట్రప్రభుత్వం, తొచర్చలు అజరిపి శాంతియుత వాతావరణం నెలకొల్లేవిదంగా కేంద్రం చర్యలు తీసు కోవాలనికోరారు .ప్రజలు ఈవిషయంపం ఇప్పటికే మండిపడుతు అనారు. కగార్ ఆపరేషన్ చేయడం మాలంగా కేంద్రప్రభుత్వానికి ఒరిగేదేమున్నదని నర్సింగరావు ప్రశ్నించారు. ఆదివాసీలు నివశిస్తున్న అడవులు, గుట్టలపై కేంద్రంపోలీసు కాల్పులు చేపిస్తె వాల్లమనుగడకు ప్రమాదం వస్తె ఆదివాసీల తిరుగు బాటును చూడవలసి వస్తుందన్నారు. ఇప్పటికే ఈవిషయం రాష్ట్ర వృప్తంగా వ్యపించిందన్నారు. మోదిప్రభుత్వానికి ఆపదవాటిల్లిట్లే అన్నారు. ఆదివాసీల మనుగడకు భంగంకవిగెతె వాల్ల ఆగారహానికి గురికావలసి వస్తుందన్నారు. కేంద్రం ఇటువంటి చర్యలను మానుకోవాలని సూచించారు. రాష్ట వ్యాప్తంగా అగ్నిజ్వాలల వలెనె రగులుతుందన్నారు సరిహద్దులోని ఆదివాసీ గూడెంలో శాంతినెలొనెవిధంగా మోడిప్రభుత్వం చొరవ చూపాలన్నారు. మావోయిస్టులను హతమార్చినంత మాత్రాన సమస్యలు తొలగిపోవన్నారు ప్రజాజీవతంతో ముడిపడి ఉన్నదని మోడిప్రభుత్వం గ్రహించాలన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో చల్వాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

పది ఫలితాలలో జిల్లాలో మొదటి స్థానంలో

చల్వాయి ఉన్నత పాఠశాల విద్యార్థిని డి కారుణ్య

అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి



**గోవిందరావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి యందు 32 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 100!! ఉత్తీర్ణత సాధిస్తూ 577 మార్కులతో డి కారుణ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాటం మల్లారెడ్డి తెలిపారు. మరియు 550 కి పైబడి మార్కులు ఐదుగురు విద్యార్థులు సాధించగా, 500 మార్కుల పైన 15 మంది విద్యార్థులు సాధించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా 100!! ఉత్తీర్ణత మరియు జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు మన పాఠశాల నుండి సాధించినందుకుగాను విద్యార్థులను అభినందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తేల్ల హరిత మరియు మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ అభినందించారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలను హనుమకొండ జిల్లా విజయకేతనం

**ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 30 :** ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో హన్మకొండ జిల్లా విజయకేతనం ఎగురవేస్నిది. గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలకు రిజిస్టర్ చేసుకున్న మొత్తం 12010 మంది విద్యార్థుల్లో 12007 పరీక్షకు హాజరయ్యారు. వీరిలో బాలికలు 96.73!! మరియు బారులు 95.59 !! మొత్తం పై జిల్లాలో 96.13!! ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 57 ప్రభుత్వ పాఠశాలలు మరియు 83 ప్రైవేట్ పాఠశాలలు, మొత్తం 140 పాఠశాలల్లో 100!! ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 100!! ఉత్తీర్ణత సాధించారు. అలాగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 : 30 వరకు జరుగుతాయని, పరీక్షా రుసుము చెల్లించడానికి చివరి తేదీ మే 15 అని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో 99 శాతం ఉత్తీర్ణత

**చిట్యాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** పదవ తరగతి లలో చిట్యాల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను నుండి 469 మంది విద్యార్థులు పరీక్షకు రాయగా వీరిలో 465 మంది ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో చిట్యాల మండలంలో 99 ఉత్తీర్ణత శాతం సాధించారు. ఎంఈఓ సైదా నాయక్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

**వరంగల్ - నిజామాబాద్ రూట్‌లో డీలక్స్ బస్సులపై ప్రత్యేక రాయితీ**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*ఏప్రిల్ 30, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*




ఆర్టీసీ ప్రయాణికులకు తెలంగాణ రోడ్డు రవాణా సంఎ శుభవార్త తెలియజేస్తుందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయ భాను ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి) నిర్ణయించిన ప్రకారం, వరంగల్ – నిజామాబాద్ మార్గంలో నడుస్తున్న డీలక్స్ సర్వీసులపై టికెట్ ధరలో 10!! రాయితీను రేపటినుండి అందిస్తున్నట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ శ్రీ డి. విజయ భాను తెలిపారు.ఈ ప్రత్యేక ఆఫర్ ల్మే 1 2025 నుండి అమలులోకి వస్తూ, ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం అని అన్నారుప్రయోజనాలు:టికెట్ ధరపై 10!! తగ్గింపు, హాయిగా, సురక్షితంగా ప్రయాణం.ఆధునిక సౌకర్యాలతో కూడిన డీలక్స్ బస్సులు.ఈ అవకాశాన్ని ఉపయోగించు కోండి అని అన్నారు.టి జి ఎస్ ఆర్ టి సి మీ విశ్వాసానికి చిరునామా అని అన్నారు.




# క్రీడల సమ్మర్ క్యాంప్ 2025ను సద్వినియోగం చేసుకోవాలి

కోచ్ పర్వతాల కుమారస్వామి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడల అధికారి తుల రవి ఆదేశంతో ఏటూర్ నాగారం క్రీడా ప్రాంగణంలో హ్యాండ్ బాల్, ఫిట్నెస్ పై 14 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు సమ్మర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోచ్ పర్వతాల కుమారస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు సమ్మర్ క్యాంప్ 2025 మే 01 నుండి జూన్ 06 వరకు నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంపులో పాల్గొన్న చిన్నారులకు జిల్లా కలెక్టర్ మరియు క్రీడల అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని ఆసక్తిగల తల్లిదండ్రులు మీ చిన్నారులను సమ్మర్ క్యాంప్ లో పాల్గొనాలనుకున్నవారు ఈ నెంబర్ 9666485815కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు

# పది ఫలితాల్లో మండలంలో 95.08 ఉత్తీర్ణత

మండల టాపర్ గా గార రక్షి

మండల విద్యాశాఖ అధికారి మల్ల



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఏటూరు నాగారంమండలంలో 95.08 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల టాపర్ గా జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాల విద్యార్థిని గార రక్షిత 571/600 జిపిఏ 10/10 సాధించిందని మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చి ఫలితాల్లోఏటూరునాగారం మండలం లో మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు, 407,ఉత్తీర్నత సాధించిన వారు 387, ఫెయిల్ అయిన వారు 20 మంది విద్యార్థులు అని తెలిపారు ఇర్స వడ్ల. శరణ్య 559/600, జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం రెండవ స్థానం , మరియు .రామ. హార్శిత్ 559/600 జడ్పీహెచ్ఎస్ ఎటూర్ నాగారంరెండవ స్థానం ఇద్దరు విద్యార్థులని తెలిపారు మండల్ టాపర్ రావడం పట్ల పాఠశాల హెడ్ మాస్టర్స్, మరియు మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ. మల్లయ్య హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు

# చిన్నారిని ఆశీర్వధించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్,

మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బడే నాగజ్యోతి

**ఏటూరు నాగారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** :ఏటూర్ నాగారం మండలానికి చెందిన ఏంపెల్లి పుష్పారాణి సునీల్ కుమార్ దంపతుల పుత్రిక సహస్ర కు పుష్పలంకరణ వేడుక జరగగ వారి ఆహ్వానం మేరకు ..బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్పర్సన్, శ్రీమతి బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి హాజరై అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి కుమ్మరి చంద్ర బాబు, టౌన్ ప్రెసిడెంట్ ఏంటి కాజా పాషా, కుమ్మరి చంద్రబాబు, మాదరి రామయ్య సిద్దబోయిన రాంబాబు,కాళ్ళ రామకృష్ణ, గోస్కుల రాంబాబు, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, బండి లక్ష్మి, పెంచికల లక్ష్మి నారాయణ, పరికి వేణు,మున్నా, ఎర్రమనేని సతీష్, సురేష్, మరియు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం

**-కలెక్టర్ సత్యశారద**

**-అసలైన రైతుకు న్యాయం జరగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**



నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం 2025 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. మండలంలోని బుధవారం రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి బాల కార్యక్రమంలో భాగంగా భూభారతి చట్టంపై మండలంలోని అన్ని గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు మండలంలోని అన్ని గ్రామాల రైతులతో అన్ని శాఖల అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ భూభారతి చట్టంలోని కీలక అంశాలను రైతులకు వివరించారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి అని ఆమె పేర్కొన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ లాంటి కార్యక్రమాలు చేపట్టబడుతాయని పేర్కొన్నారు. పెండింగ్ సాదాబయ్‌నామా దరఖాస్తులు తక్షణమే పరిష్కరించబడుతాయని తెలియజేశారు. వారసత్వంగా వచ్చిన భూములకు న్యూట్రిషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ జరిపిన అనంతరం భూభారతి నమోదు చేయబడుతాయని అన్నారు. భూమికి సంబంధించిన హక్కులు ఏ విధంగా సక్రమించిన ముటేషన్ చేసి రికార్డులు నమోదు చేస్తారని తెలిపారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా అక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూధాన్ అసైన్డ్ ఎండోమెంట్ వర్క భూములకు పట్టాలు పొందుతే రద్దు చేసే అధికారం ఉంటుందన్నారు. పై అంశాలకు సంబంధించిన సెక్షన్లను నిబంధనలను ఏ షెడ్యూల్‌కు చెందుతాయో సైతం ఆమె రైతులకు తెలియజేశారు. అనంతరం భూభారతి 2025 చట్టం కరపత్రాన్ని ఆవిష్కరించారు.

**-అసలైన రైతుకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం... :** అన్ని హక్కులతో ఉండి సరైన పత్రాలతో స హా ఉన్న అసలైన రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జరిగే అన్యాయాలపై ధరణిలో జరిగిన అవకతవకలపై సంబంధిత అధికారులతో అధ్యాయనం చేసి అసలైన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేశంలో ప్రపథమంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూతగదాలు లేని గ్రామాలుగా తెలంగాణ రాష్ట్రం ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతిష్టాత్మకంగా ఈ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఏ మధ్యవర్తిత్వం లేకుండా తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎలాంటి భూ సమస్య అయినా పరిష్కారించడం కోసం ఈ భూభారతి చట్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు నల్లబెల్లి మండలంలో సుమారు 3000 మంది రైతులు తమ భూసమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం గమనించామని ఆయన గుర్తు చేశారు. త్వరలో టాయిటెల్ ప్రాజెక్టు కింద ఒక మండలాన్ని గుర్తించి అనంతరం ప్రతి మండలంలో ఈ పథకాన్ని కొనసాగించి భూ సమస్య పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన రైతులకు సూచించారు. ఈ భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో పోలం ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట ఏడిఏకే దామోదర్‌రెడ్డి, జిల్లా ప్రణాళిక అధికారి నల్లబెల్లి మండల ప్రత్యేక అధికారి గోవిందరజాన్, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నరసింహామూర్తి, మండల వ్యవసాయ అధికారి రజిత, రెవెన్యూ సిబ్బంది, ఎంపిడివో సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో అక్రమ ఇండ్ల నిర్మాణంపై కలెక్టర్ సీరియస్

**-విచారణ చేపట్టాలంటూ ఆర్డీవోకు ఆదేశాలు**

**-వార్త కథనానికి స్పందించిన కలెక్టర్**

నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండలంలోని ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో నిర్మిస్తున్న అక్రమ ఇండ్ల నిర్మాణంపై వెంటనే విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి స్థానిక ఆర్డీవో ఉమారాణికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. మంగళవారం వార్త దినపత్రికలో రాజుపేటలో ఇష్టారాజ్యంగా అక్రమ ఇండ్ల నిర్మాణం, పీసా చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు అనే కథనానికి స్పందించి జిల్లా కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో స్థానిక ఆర్డీవో ఉమారాణి ఇట్టి విషయమై తక్షణమే విచారణ చేపట్టాలని ఎంపిడివో శ్రీనివాస్‌ను ఆదేశించినట్లు తెలిసింది. ఏదేమైనప్పటికి ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో పెస చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే తూట్లు పొడుస్తూ అక్రమ నిర్మాణ దారులకు అండగా ఉంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో ఇండ్ల నిర్మాణం చేస్తున్నప్పటికి స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోక పోవడం పలు అనుమానాలు తావిస్తుంది. అదేవిధంగా మండల అధికారులతో పాటు డివిజన్ అధికారి కూడా ఇతర అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా నిర్మిస్తున్న ఇండ్ల వెనుకాల ఉన్న మతలాబ్ ఏమిటో ఎవరికి అర్ధకం కావడం లేదు. అధికారులే లంచాలు తీసుకొని చాటుమార్గంగా అనుమతులు ఇస్తున్నారనే విమర్శలు ఒకపక్క ఉండగా కొంత మంది మధ్య దళారీలు ఇంటికో లక్ష వసూలు చేసి పంచాయతీ కార్యదర్శి చేత ఇంటి నెంబర్ ఇప్పిస్తామంటూ డబ్బులు దండుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. నర్సంపేట పట్టణాన్ని ఆనుకొని ఉన్న రాజుపేట గ్రామం నుంచి జాతీయ రహదారి పోవడం ఈ రహదారికి ఇరువైపుల పదుల సంఖ్యలో ఇండ్ల నిర్మాణం జరుగుతుండగా అధికారులు సైతం వస్తూ, పోతూ ఇండ్ల నిర్మాణాలను చూసుకుంటూ పోతున్నారే తప్పా ఏమాత్రం ఆలోచించిన సందర్భాలు లేవు. అంటే ఈ నిర్మాణాల వెనుక గ్రామ స్థాయి అధికారులతో పాటు పై అధికారుల సహకారం పరోక్షంగా ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులే ఇలా వ్యవహరించడంపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇట్టివిషయమై కలెక్టర్ చొరవ తీసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాన్ని నివారించి పెస చట్టాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, లంచాలు మరిగిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న రాష్ట్ర మంత్రి

**ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఎస్కార్ట్ వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచన**

మహాదేవపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో మహాదేవపూర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వేల్పుల మోనిక, బొగ్గుల శైలజ, సుజాతలను కారు ఢీకొన్న ఘటనలో గాయపడిన మహిళలను స్వయంగా తన ఎస్కార్ట్ వాహనంలో హుటాహుటిన మహాదేవపూర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. గాయపడిన యువతులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధి కారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రమాది తులకు మెరుగైన చికిత్స అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.



# రైతు పండించే ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం

**మంత్రి సీతక్క..రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి అభయం**

**ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్లకు రభీ ధాన్యం కేటాయించవద్దని అధికారులకు హుకుం**

**రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరిక**

**రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు.**

ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త.



బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి ధాన్యం కొనుగోలు పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.రభీ ధాన్యం అమ్మకాలపై రైతులు పడుతున్న అవస్థలపై మంత్రి సీతక్క అధికారులతో చర్చించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ యాసంగి వరి పంట కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు.ఎఫ్ఏక్యూ ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులకు పంపాలని ఆదేశించినారు.ములుగు జిల్లా రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకోకుండా రైతులని ఇబ్బందికి గురిచేయడం వలన హనుమకొండ జిల్లాకి కేటాయించబడిన మిల్లులోకి ధాన్యం పంపవలసిందిగా ఆదేశించినారు. ములుగు జిల్లా రైస్ మిల్లులోకి ఈ రబీ సీజన్లతో ధాన్యం కేటాయించ వద్దని అధికారులని ఆదేశించినారు. ధాన్యం కొనుగోలులో ఏ రైతు కూడా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి అభయమిచ్చారు. ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేసి హన్మకొండ జిల్లా రైస్ మిల్లులోకి ధాన్యం పంపవలసిందిగా అధికారులని ఆదేశించినారు. ధాన్యం కొనుగోలు పై అధికారులు పర్యవేక్షి ంచాలని సూచించారు. తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలూ పెట్ట వద్దని రైతులకు ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. మంత్రి సీతక్క తో పాటు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానో తు రవిచందర్,ఆర్డీఓ వెంకటేష్,డిఎం సివిల్ సప్లయి రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

# అక్రమ రౌడీషీటర్లు నమోదు అమానుషం

నెక్కొండ ప్రభాత వార్త



వ్తరంగల్ జిల్లా నెక్కొండ మండల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యు స్సహానికి ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తల పై కావాలని రౌడీషీటర్ నమోదు చేయడం అమానుషమని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య ఆరోపించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చంద్రుగొండ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురేశ్ తో పాటు పత్తిపాక తండాకు చెందిన బానోతు రవికుమార్ పై అక్రమంగా కేసులు నమోదు చేశారని సూరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకే ఎస్సై మహేందర్ అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు.రవి కుమార్ పై అక్రమ కేసులు పెట్టి పత్తిపాక గ్రామానికి చెందిన లావుడ్యా తిరుమల్ ను నీవు వెళ్తేనే కేసులు కాకుండా చూస్తామని ఎస్సై చెప్పాడని వాపోయారు అక్రమ కేసులు పెట్టిచ్చడం లో తిరుమల్ ముఖ్య భూమిక పోషిస్తున్నారని అయన తెలిపారు అధికారం దాహం ఉందని ఆహంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలను వేధిస్తే ఉపేక్షి ంది లేదని ఆయన తెలిపారు. నెక్కొండ సీఐగా పనిచేసిన చంద్రమోహన్ ను తమ మాట వినడం లేదంటూ ఎమ్మెల్యే ఆకారణంగా నెక్కొండ నుండి బదిలి చేయించారంటూ విమర్శించారు. తప్పుడు కేసులు నమోదు చేసిన ఎస్సై పై పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్,సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ జాటోతు రమేశ్ నాయక్, లావుడ్యా హరికిషన్,పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి,తోట సాంబయ్య,బాధవత్ రవి, కారింగుల సురేశ్,గాదె భద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మాతంగి రాజు,చెరుకు లెనిన్, బక్కి సంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో చర్చలు జరపాలి

## ఆదివాసుల హక్కులను కాపాడాలి; సిపిఐ

*భీమదేవరపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కేంద్ర వెంటనే మావోయిస్టులతో రాజకీయ కోణంలో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్ కోరారు. బుధవారం రోజున మండల పరిధిలోని మల్లారం ధర్మారం గ్రామాలలో గ్రామ శాఖ సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆదివాసుల హక్కులను అణచివేసి అడవుల్లోని సంపదను దోచుకోవడానికి అడవులకు ఆదివాసులను దూరం చేసే ప్రయత్నంలో ఆపరేషన్ కగర్ అని మండిపడ్డారు. మావోయిస్టు చర్చలకు సిద్ధమని ప్రకటించిన చర్చలకు పిలవకుండా ఏకపక్షంగా తుది ముట్టిస్తామని ప్రకటించడం కేంద్రానికి మంచిది కాదని హితవు పలికారు. మావోయిస్టు దేశంలోని పౌరులని సమస్యను ఉగ్రవాద కోణంలో కాకుండా రాజకీయ కోణంతో చర్చలు జరిపి సమాజంలో జీవించే హక్కు కల్పించాలని కేంద్రాన్ని కోరారు. కార్మికులు మే డే ను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అసెంబ్లీ సభ్యులు రామచంద్ర రెడ్డి పప్పు రాజమోళి శ్యామల రాజేశం వెంకటయ్య రాజు సునీల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు






## పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

### టీడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల పక్షాన పోరాడుతుంది

### రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి

### టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమ

### హ్యన్మకొండ,వరంగల్ జిల్లాల్లో భారీగా సభ్యత్వ నమోదు

### ఫెడరేషన్ లో చేరిన సీనియర్ జర్నలిస్టు అంతడుపుల

### శ్రీనివాస్ ఇతర యూనియన్ నేతలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండేందుకు ఏర్పడిన ఏకైక ట్రేడ్ యూనియన్ ఇదే అని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. గురువారం హన్మకొండ లోని టీజీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ, వరంగల్ జిల్లాల సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ ల నాయకుల చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోవడం జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా, సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూనియన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. పదవుల కోసం, పైరవీల కోసం పాలకుల కొమ్ముకాస్తూ జర్నలిస్టుల సంక్షేమాన్ని, సమస్యలను విస్తరిస్తున్న పాత్రికేయ సంఘాలను పాతరేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రభుత్వాల పక్షాన నిలిచి జర్నలిస్టులకు కనీసం ఇండ్ల స్థలాలు, పెన్షన్ సదుపాయం, చనిపోయిన జర్నలిస్టులకు తగిన ఆర్థిక సహాయం ఇప్పించలేక పోయిన సంఘాలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు తగ్గింపు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని అన్నారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ నిర్వహించబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, వల్లాల జగన్, రాజశేఖర్, కార్యదర్శులు దయాసాగర్, చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా కార్యదర్శి గోపాల్, వరంగల్ జిల్లా కార్యదర్శి స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ లో టీయూడబ్ల్యూజే సంఘం జర్నలిస్టులుహన్మకొండ,వరంగల్ జిల్లాలకు చెందిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే 143) యూనియన్ కు చెందిన దాదాపు వంద మంది నాయకులు, జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. టీయూడబ్ల్యూజే అనుబంధ చిన్న పత్రికల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్ తో పాటు ఆ సంఘానికి చెందిన దాదాపు యాభై మంది జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ తో పాటు వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు




## కెసిఆర్ సభ సక్సెస్ సభకు వచ్చిన కార్యకర్తలు..

### ఎత్తుకెళ్లిన వస్తువులు......

*.ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో గత నాలుగు రోజుల కింద జరిగిన 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను టిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించగా ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి కార్యకర్తలు ప్రజలు సిల్వర్ జూబ్లీ వేడుకలకు కార్యకర్తలు వచ్చి సభను సక్సెస్ చేయగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు టిఆర్ఎస్ నాయకులు పెద్ద మొత్తంలో చేరుకొని సభ నిర్వహించగా సభ సక్సెస్ అనంతరం తెల్లారి చూసేసరికి ఏసీలు కుర్చీలు కార్పెట్లు తదితర వస్తువులు సభకు వచ్చిన కార్యకర్తలు ఎత్తుకెళ్లి నట్లు నిర్వాహకులు ఆరోపిస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు గ్రామాలకు వెళ్లి ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు సమావేశం అనంతరం రాత్రివేళలో డ్రమ్ములు కుర్చీలు ఎత్తుకుపోతున్న విషయాన్ని గమనించిన పర్యవేక్షకులు వారి వద్ద నుండి తీసుకొని ఒక చోట భద్రపరచడం గమనర్హం వాటితోపాటు కొన్ని ఏరియాలలో చూడని చోట్ల ఎత్తుకెళ్లగా చాలావరకు వస్తువులను దొంగలించి నట్లు. తెలియజేస్తున్నారుఈ విషయాల పై నాయకులు ప్రతి ఇళ్లచోట సోదాలు నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా జిల్లాలో కాకుండా ఇతర జిల్లాల నుండి వారు తెచ్చుకున్న వాహనాలలో సభకు సంబంధించిన వస్తువులు కనిపించడం జరిగిందని సూపర్ లు తెలియజేస్తున్నారు ఏదేమైనా సభ ప్రాంగణంలో ఇలాంటి వస్తువులను ప ట్టుకపో.వడము పద్ధతి కాదని కొందరు మీడియాతో వివరించారు......



## మండల టాపర్ గా నడికూడ పాఠశాల విద్యార్థి

*నడికూడ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త*

పదవ తరగతి ఫలితాల్లో నడికుడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన నర్సక్కపల్లి గ్రామానికి చెందిన మంచోజుల వర్షిత్ 536 మార్కులతో నడికూడ మండల టాపర్ గా నిలిచాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మండలంలోని నార్లపూర్, రాయపర్తి, నడికూడ, చర్లపల్లి, వరికోల్, కౌకొండ గ్రామాల పాఠశాలలో మొత్తం 54 మంది విద్యార్థులకు 50 మంది ఉత్తీర్ణులయ్యారు. నార్లాపూర్, వరికోల్,చర్లపల్లి పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయినట్టు మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల హవా

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు తమ సత్తా చాటారు 600 మార్కులకు గాను 582, 578, 575 తో పాటు పలు అత్యుతమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రకటించడానికి చాలా గర్వంగా మరియు ఆనందంగా ఉంది అని మా ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి ప్రశంసనీయమైన ఫలితాలతో విద్య నైపుణ్యా సాంప్రదాయాన్ని నిలబెట్టుకున్నారు అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు యొక్క కృషి, క్రమశిక్షణ మరియు అంకిత భావం తో సహా అత్యుత్తమ ఉపాధ్యాయ బృందం మరియు ఎల్లవేళలా మద్దతు ఇచ్చే తల్లిదండ్రుల సహకారంతో ఈ అద్భుతమైన విద్యా ఫలితాలను సాధించారని తెలిపారు. ఈ విజయం మా ఉపాధ్యాయుల అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనం అని వారు మా విద్యార్థులకు ప్రతి అడుగులోనూ మార్గ నిర్దేశం చేసి మార్గదర్శకత్వం వహించి స్పూర్తిని ఇచ్చారని తెలిపారు. ఈ ఫలితాలు మమ్మల్ని ఇకనుండి విద్య సాధనలో ఇంకా ఉన్నత ప్రమాణాల కోసం కృషి చేయడానికి ఉత్తేజపరిచిందని తెలిపారు. తల్లి తండ్రుల కలలను నేరవేరుస్ను విద్యార్థులకు బంగారు భవిశ్యత్ కు మా ఏకశిలా విద్య సంస్థలు ఎల్లపుడు ముందు ఉంటాయని తెలిపారు.మార్కుల వివరాలువి కృతిక582డి సహస్ర 578జి సాకేత్ కుమార్575 ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజా రెడ్డి , సి హెచ్ దినేష్ రెడ్డి ప్రిన్సిపల్స్ ఎండి బాబా, కే డి స్వర్ణరాజ్, బిక్షపతి, లవ కుమార్ తదితరుల తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ఎల్కతుర్తి కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఎస్సిలో ర్యాంకుల పంట...

*ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జెడ్పిఎస్ఎస్ మోడల్ పాఠశాలల తో పాటు కస్తూర్బా గాంధీ. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు 45 మంది విద్యార్థులకు 40 మంది పాసుగాక ఐదుగురు పేల్ అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అనిత దేవి తెలిపారు వారిలో అత్యధికంగా మార్పులు సాధించిన మాదారపు అలేఖ్య తండ్రి మల్లేశం 600కు 536 అదేవిధంగా అలుగు వర్ష తండ్రి కిరణ్ 600కు 5 29 మార్కులు సాధించినట్లు అనిత దేవి తెలిపారు పాఠశాలలో 88.8శ/. ఆవరేజ్ గా 89శ/. పిల్లలు పాసైనట్లు ఈ సందర్భంగా తెలిపారు అత్యధికంగా మార్కులు సాధించిన పిల్లల కు అధ్యాపకులు పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.....



జనగామ వార్త

# నీట్ పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ

- మౌళిక వసతులు సమకూర్చాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :* మే 4వ తేదీన మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025కు జిల్లాలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీతానగర్‌లో గల ఏబీవీ డిగ్రీ కళాశాల, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యుఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో తరగతి గదులను తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు



వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తరగతి గదుల్లో ఎక్కడా కూడా ఎటువంటి కాగితం ఉండటానికి వీల్లేదని ఆదేశించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను అమలు చేయాలని, ప్రతి అభ్యర్థిని నిశితంగా పరిశీలించాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు పరీక్ష రోజున మే 4న ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, 1:30గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లను మూసివేస్తారన్నారు. అభ్యర్థులు హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే పరీక్ష అడ్మిట్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, దానిపై గల పరీక్ష కేంద్రం వివరాలను సరైన విధంగా సరి చూసుకోవాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరాం, జీసీడీఓ గౌసియా బేగం, చీఫ్ సూపరింటెండెంట్ లు రవీంద్ర నాయక్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మహాత్మా శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కుల, మత, వర్ణ రహిత నవ సమాజాన్ని నిర్మించడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు పక్కెర సిద్ధయ్య, కమ్యూనిటీ సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు, హెచ్చద్యూటలు, కలెక్టరేట్, సంబంధిత కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో కేజీబీవీ చౌడారం స్కూల్ విద్యార్థినీల ప్రభంజనం

*జనగామ రూరల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*



జనగామ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థినీలు 95శాతం ఉత్తీర్ణత సాధించి విజయదుందుబి మోగించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారి డి.రాణి పదవ తరగతిలో విజయం సాధించిన విద్యార్థినీలను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో మొత్తం 46మంది విద్యార్థినీలకు గాను 44మంది విద్యార్థినులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 559మార్కులతో కె. పూజిత ప్రథమ స్థానంలో నిలవగా, 549మార్కులతో పి.మధుప్రియ రెండవ స్థానంలో నిలిచారు. అలాగే 500 మార్కులకు పైగా 14మంది విద్యార్థినిలు సాధించి విజయదుందుబి మోగించారు. అనంతరం ఉత్తీర్ణులైన ప్రతీ విద్యార్థినీలకు ప్రత్యేక అధికారి డి.రాణి తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## మండల టాపర్‌గా సాయివంశీ

*నర్మెట, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :* నర్మెట్ట మండలంలో ఐదు ఉన్నత పాఠశాలలతోపాటు మోడల్ స్కూల్, ఎస్టి బాలికల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ టీఎస్ డబ్ల్యూఆర్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం బాలురు 122మంది బాలికలు 246మంది పరీక్షల హాజరుకాగా, 121బాలురు, 245మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 99.46శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, మోడల్ స్కూల్ విద్యార్థి సాయివంశీ 573మార్కులతో ప్రథమ స్థానంలోనూ, టీఎస్ డబ్ల్యూఆర్ పాఠశాల విద్యార్థిని బి.శ్రావణి 571మార్కులతో ద్వితీయ స్థానంలోనూ నిలిచారు.



## ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

- ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన నిరుపేదరాలు

*బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకోసం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు మాత్రమే అందించాలని, బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన బుడిగ జంగం మహిళ చింతల కరుణ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్నేళ్లుగా రేకుల ఇంటిలోనే జీవనం గడుపుతున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని, ఎంతో ఆశపడ్డామని, బచ్చన్నపేటలో 60ఇల్లు కేటాయించినప్పటికీ, నిరుపేద ఆయన మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించలేకపోయారని, ఇప్పటికైనా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అందజేసి సొంతింటి కల నెరవేర్చాలని, స్థలం, ఆస్తిపాస్తులు ఏమీలేవని చింతల కరుణ అధికారులకు ఫిర్యాదులో తన గోడు వెల్లబోసుకున్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి పేదింటి మహిళ చింతల కరుణకు ఇందిరమ్మ ఇల్లు అందించాలని పలువురు కోరుతున్నారు.

## ఈజీఎస్ సిబ్బంది పెన్‌డౌన్

*నర్మెట, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :* తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈజీఎస్ సిబ్బంది బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమంతో ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరికి వినతి పత్రం అందజేశారు. పేస్కేలు అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లాలని వారు కోరారు. లేనిచో నిరసన కార్యక్రమాలు చేపడతామని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌డిఎస్ సంఘం అధ్యక్షుడు ఎనుగుల కృష్ణతోపాటు టిఏలు ఎఫ్ఏలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలలో బచ్చన్నపేట పాఠశాలలు

*బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలంలోని పదవ తరగతిలోను మండల టాపర్లుగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారి వివరాలను మండల విద్యాశాఖ అధికారి వెంకటరెడ్డి తెలిపారు. పదిలో మండలటాపర్ గా బిషప్ తుమ్మబాల 600మార్కులకు గాను 555మార్కులు, 548మరో విద్యార్థి సాధించారు. రెండవ టాపర్‌గా పడమటి కేశవాపూర్ 548 మార్క్ లు, మూడవ టాపర్‌గా ఆదర్శ పాఠశాల 546మార్కులు, నాలుగవ టాపర్‌గా కొన్నే 544మార్కులు, ఐదవ టాపర్‌గా వాణి ఉన్నత పాఠశాల 540మార్కులు, ఆరవ ర్యాంకు 528 మార్కులు కట్కూర్, సాల్వాపూర్, ఏడవ ర్యాంకు ఇటికాలపల్లి 525మార్కులు, ఎనిమిదవ ర్యాంకు రామకృష్ణ ఉన్నత పాఠశాల, 510మార్కుల చొప్పున పలు పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

## అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ

*జనగామ, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*




అక్షయ తృతీయ పర్వదినంతోపాటు పంకజ్ బజాజ్ -కవిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మెన్స్ క్లబ్ ఫాషన్స్, సాలిగ్రామ్ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ జనగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ విజయ్‌కుమార్ బజాజ్, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, లయన్ కృష్ణ జీవన్ బజాజ్, జోన్ చైర్మన్ లయన్ పజ్జూరి జయహరి, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు లయన్ పజ్జూరి గోపయ్య, జనగామ క్లబ్ ప్రెసిడెంట్ ఎడమ సంజీవ రెడ్డి, మర్యాల అశోక్, కాసం సుకుమార్, గొడిశాల శివరామకృష్ణ, గీతేష్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి

**-ఎమ్మెల్యే మాధవరెడ్డి**



*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతి అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని నర్సంపేట రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు మార్గదర్శకాలపై వివరించారు. భూ సమస్యలు లేని రాష్ట్రంలో తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజలు అభిప్రాయాలను తీసుకునే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూసమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూ హక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతో మంది మేధావులు,, అధికారులు భూభారతి చట్టానికి రూకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూభారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పకడ్బంధీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించ ుకోవాలన్నారు. ఈ భూభారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృతి చేయడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవిందరాజన్, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్‌లు ఎంపిడివోలు, పిఎసిఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు



*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిలుగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్యా నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో జల్లి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత

**-మండల టాపర్‌గా**

**సిద్దార్థ గురుకులం**



*చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

పది వార్షిక పరీక్షా ఫలితాల్లో మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం, ఎంఇవో బైరి సరళ తెలిపారు. మొత్తం పాఠశాలలో 15మంది విద్యార్థులకు గాను 15మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. అలాగే మండలంలో మొత్తం 362మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 188మంది బాలికలు 152మంది బాలురు ఉత్తీర్ణత అయ్యారన్నారు. మొత్తంగా మండలంలో 93.92 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు.

**-మండల టాపర్‌గా సిద్దార్థ గురుకులం....:** కాగా చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్ మండల టాపర్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డిలు తెలిపారు. పాఠశాలకు చెందిన తూర్పాటి యశ్వంత్ 555, సిద్దెన జశ్వంత్ 553, బానోతు సిద్దార్థ 552, అన్న ప్రవీణ్ 549 మార్కులు సాధించారన్నారు. మొత్తం పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత రావడం జరిగిందన్నారు.

**-కస్తూర్బా గురుకులంలో....:** కాగా కస్తూర్బా గురుకులంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ యం.జ్యోతి తెలిపారు. వార్షిక పరీక్షల్లో ఎం.అనూష 521, జీ.వర్షిక 517, బి.వైష్ణవి 506, బి.స్వాతి 503 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు తేజస్విని, షాహీనా, రజిని, రజిత, రాజ్యలక్ష్మి, పల్లవి, యశోదలు అభినందించారు.

**-ఉప్పరపల్లి పాఠశాలలో....:** కాగా ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల మరోసారి ఉత్తమ మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం జయ తెలిపారు. 38మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో ఊట్ల చైతన్య 529, బి.శ్రీజ 504, వెల్ది ఆకాష్ 500 అలాగే 15 మందికి పైగా విద్యార్థులు 450మార్కులు సాధించారన్నారు.

**-అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో....:** అలాగే మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్.జ్యోతి తెలిపారు. ఇందులో కార్తిక్ 536, పడాల శివకుమార్ 535, ఎం.వినయ్ 516, సింగం సాయికార్తిక్ 513, ఇస్లావత్ జాస్మిన్ 506, సోమలక్ష్మిగణేష్ 500 మార్కులు సాధించారన్నారు. వారందరిని అభినందించారు. అలాగే చెన్నారావుపేట హైస్కూల్‌లో చిరుతం సౌమ్య 439 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు హెచ్‌ఎం తెలిపారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో టాలీ అకౌంటింగ్‌లో సర్టిఫికేట్ కోర్స్

*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో అకౌంటింగ్‌కి సంబంధించిన సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభిస్తున్నట్టుగా సంబంధిత ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎంఎంకె రహీముద్దీన్ తెలియజేస్తూ వాణిజ్యశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో టాలీ కోర్స్‌ను ఉచితంగా నేర్పియడానికి పూనుకున్నారని కావున సంబంధించిన విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అకౌంటింగ్‌లో నైపుణ్యత సాధించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇతర వివరాలను కళాశాలలోని వాణిజ్య శాస్త్ర విభాగం ఇన్చార్జి డాక్టర్ ఎం.సోమయ్యని సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం

**-సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్**

*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*




జమ్ముకాశ్మీర్‌లోని పహాల్గంలో సామాన్యులపై ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఈ సంఘటనపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపి ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో జాతీయ అవార్డు గ్రహీత గోకా రామస్వామి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, స్థానికులు జెండాలు, కొవ్వొత్తులతో ప్రదర్శన జరిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జం ప్రభాకర్, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడేపు రాజేంద్రప్రసాద్, వారణాసి మోహన్, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి సహజ, శుభలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ ధర్మయుద్ధ మహాసభ

*నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తీ 5వ ధర్మయుద్ధ మహాసభ సభాధ్యక్షులుగా తడుగుల విజయ్ బుధవారం నిర్వహించగా ముఖ్య అతిథిలుగా దళితరత్న, కళ్లేపల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షులు అందే రవి, డిబిడిపిఎస్ జాతీయ అధ్యక్షులు, ధర్మ మహాసభ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేడు అంబేద్కర నగర్ గరీబ్ బస్తీ నిలువనీడలేని గుడిసె వాసులకు వాసుల హక్కులే మానవ హక్కులు అని నర్సంపేట నియోజకవర్గంలోని ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు అగ్రకుల నిరుపేదలతో నర్సంపేట టౌన్ వరంగల్ రోడ్ 813 సర్వే నెంబర్లు నేటి రోజున 2021 ఏప్రిల్ 30న గుడిసెలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంఎస్‌పి, డిబిడిపిఎస్ ఆవిర్భావ దినోత్సవ నిర్వహించారన్నారు. కరెంటు, ఇంటి నెంబర్లు, రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. నీళ్ల సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి గుడిసె వాసుకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తీకి, పైహక్కుల కోసం ప్రతి గుడిసె వాసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ధర్మ యుద్ధ మహాసభలో ప్రతినిధులు యాకోబు బాబు రమేష్, వీరేశం సుధాకర్, మాలతి జయ, శారద, నిర్మల, రవళి, రవళి లావణ్య, కవిత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

అమాయక ప్రజలను బలిగొంటున్న ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల ఉగ్ర మూకల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి పలుకుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున పద్మశాలి కులస్తులు కొవ్వొత్తులతో తమ శాంతి ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా ఉగ్రవాదమును అంత మొందించాలని ఉగ్రవాదం నుండి దేశ ప్రజలను కాపాడాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉగ్రవాదం కు బలైన కుటుంబాల మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల



పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉగ్రవాద చర్యలను తీవ్రంగా పరిగణించి పాకిస్తాన్ కు చెందిన వారిని భారతదేశం నుండి 48 గంటల్లో వెళ్లిపోవాలని ఆంక్షలు విధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా భారతదేశం కు చెందిన శాంతి భద్రతల విషయంలో పాకిస్తాన్ రాయబార కార్యాలయాల్లో ఉద్యోగులను తగ్గించి నిరసనను చాటారని అన్నారు. దేశ రక్షణలో భాగంగా పాకిస్తాన్ చేస్తున్న కవింపు చర్యలకు దీటుగా సమాధానం చెప్పేందుకు ప్రతి భారతీయ పౌరుడు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, గోనె భాస్కర్, కృష్ణ ప్రసాద్, రాజరవితేజ, కుమారస్వామి, ప్రసాద్, కిరణ్ కుమార్, జోగ బుచ్చయ్య ,కుసుమ సుధాకర్, అడ్డగట్ల శ్రీధర్ తుల శ్రీనివాస్, తన్నీరు ప్రకాశ్, అడేం సంతోష్, కృష్ణమోహన్, పెరాల రవి, బొద్దుల శంకర్, రాణా ప్రతాప్ , కూచన నరేష్ , ఓం ప్రకాష్ లతోపాటు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సత్తా సాధించిన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఉడుత సాంబయ్య యాదవ్

గణపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండల స్థాయిలో శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. మండలంలో బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాల 202425 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలతో బూర రామ్ చరణ్(567), కేసరి సహని( 563), బుబ్బ షరీఫ్ ( 557), మండల స్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థానాలతో పాటు పది మంది విద్యార్థులకు పైగా 500 మార్కుల పైన కైవసం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంతటి అఖండ విజయానికి చేయూతనందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య అభినందనలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఐదవ గనిలో పనిచేసే 61 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోడేటియేసు బాబు హాలర్ ఆపరేటర్ పని చేస్తూ రిటైర్మెంట్ కావడం జరిగింది. గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికుల సమక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే వారి శేష జీవితం సుఖంగా గడపాలని, నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరడం జరిగింది. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా, పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, నారాయణమూర్తి, తిరుపతి రెడ్డి ,కుమార్, నల్ల సత్తి, రమేష్, హసన్, తుమ్మలపల్లి శ్రీనివాస్, సదయ్య, వంశీకృష్ణ, ప్రవీణ్, సాయి కిరణ్, రజనీకాంత్, బండారి శ్రీనివాస్, శ్రీనివాస్, రామ్ చందర్, వీరన్న, సర్వర్ మియా, రాహుల్, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గణపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త



పదవ తరగతి విడుదలైన 202425 ఫలితాలలో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత తో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన, మా విద్యార్థి మూల అవినాష్ 557/600వంగ నందిని 545/600కొవ్వూరి శ్రీనిధి 542/600సింగం సాత్వికృష్ణ 540/600దనియాల వరుణ్ 534/600మార్క వరుణ్ 533/600ఎర్రబెల్లి సాయి తేజ 528/600మాడిశెట్టి పూజిత 526/600కొర్ర సాయిరాం 516/600బుడిగే అక్షిత 500/600500 ల పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 10 మంది,450 నుండి 500 లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది, పరీక్షలకు హాజరైన వారు 20 మంది, ఉత్తీర్ణత శాతం 100 శాతం అత్యుత్తమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను.శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ శశిధరచారి గారు, ప్రిన్సిపాల్ స్వప్న చారి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## సింగరేణి పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత

భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సింగరేణి ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో 100శాతం ఉత్తీర్ణతతో పాటు లీ. అశ్రిత 548 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి , ఇంచార్జ్ జియం వెంకట్రామిరెడ్డి , ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి , విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యా యురాలు సిహెచ్ యూస్సీ రాణిని అభినందించారు. జియం మాట్లాడుతూ పరీక్ష రాసిన విద్యార్థులు 19 మంది గాను 19 మంది ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణమని ఆయన కొనియాడారు. ఇదే స్ఫూర్తి తో వచ్చే సంవత్సరం జిల్లా స్థాయి లో ర్యాంకులు సాదించాలి ఆయన ఆశాబావం వ్యక్తపరిచారు. సింగరేణి విద్యా విభాగం కార్యదర్శి గుండా శ్రీనివాస్ , పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఇంచార్జ్ జియం వెంకట్రామిరెడ్డి గారు, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏ జి యం ఐ డి జోతి , పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు .

## చెల్పూర్ ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

గణపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. మొత్తం 24 మంది విద్యార్థులకు గాను 561/600 మార్కుల తో బి. ఐశ్వర్య మొదటి స్థానం ,560/600 మార్కులతో బి.అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా 500 మార్కులకు పైబడి 12 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు మా విద్యార్థులు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, కఠోర, నిరంతర శ్రమ , అంకితభావం కలిగిన సమర్థులైన ఉపాధ్యాయులచే బోధన ఎప్పటికీ వెన్నంటి ఉండే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ, పుష్పగుచ్ఛంతో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొద్దుపల్లి యాదగిరి తండ్రి బొద్దుపల్లి లచ్చయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పరామర్శించారు. ఈ పరామర్శలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్దకొర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భీమన్న, పెద్దకొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపాల్ పల్లి ఏరియాలో పర్యటించిన జీఎం సెక్యూరిటీ

భూపాలపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సింగరేణి జిఎం సెక్యూరిటీ లక్ష్మీ నారాయణ భూపాలపల్లి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. జిఎం సెక్యూరిటీ లక్ష్మీ నారాయణ పర్యటనలో భాగంగా ఈరోజు కేటీకే 1 గని వద్ద కొత్తగా ఏర్పాటు చేయు మ్యాగజిన్స్ స్థలాన్ని పరిశీలించిన, తర్వాత కేబుల్ ప్రొటెక్షన్ చేయుటకు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ మరియు లాక్ అండ్ కీ సిస్టమును పరిశీలించి అన్ని గనులలో విధానాన్ని అవలంబించాలని సూచించడం జరిగినది. ఆ తర్వాత స్క్రాప్ మొత్తాన్ని స్క్రాప్ యార్డ్ కు తరలించి సీసీ కెమెరాలతో పర్యవేక్షి ంచాలని కోరారు. ఏరియా స్టోర్స్ ను ఇన్స్పెక్షన్ చేసి ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని మరియు బార్బర్ ఫెన్సింగ్ పునర్నిర్మించాలని సూచించడం జరిగింది, ఆ తర్వాత స్టోర్ డివైజిఎం రాజబాబుతో చర్చించి త్వరలో స్క్రాప్ ను డిస్పోస్ చేయాలని సూచించడం జరిగింది. అనంతరం సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం అయ్యి వారితో మాట్లాడుతూ కొంతమంది సెక్యూరిటీ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా కంపెనీ నుండి డిస్మిస్ చేయడం జరుగుతుందని కొంతమంది ఓబి మట్టిని పర్మిషన్ ద్వారా తీసుకుని అక్రమంగా విక్రయిస్తున్న వారిపైన చర్యలు తీసుకోవడమే కాకుండా వెహికల్ సీజ్ చేసి కేసులు ఫైల్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణతో పెరేడ్ నిర్వహించాలని సూచించడం జరిగింది,

మహబూబాబాద్ వార్త



# రబీ ధాన్య సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన రాష్ట్రమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్రంలో రబీ ధాన్య సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల కలెక్టర్‌లు, సంబందిత శాఖల అధికారులతో మాట్లాడారు. మహబూబాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న 15,20రోజుల్లో జిల్లా కలెక్టర్‌లు, సంబందిత శాఖల అధికారులు ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ పూర్తిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడువకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణపై వివిధ వార్తా పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలను కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం సేకరణలో సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్‌ఎన్‌పి, ఆర్‌ఎన్‌ఆర్, 1638రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతాయన్న సాకుతో సకాలంలో మిల్లుల వద్ద దాన్యాన్ని దించుకోవడం లేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయవద్దని ఆదేశించారు. ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, ఓఆర్‌ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, సిపిఓ సుబ్బారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, డిహెహెచ్‌ఓ మరియన్న, డిఏఓ విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ ఏడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదొవ తరగతి ఫలితాల్లో మానుకోట జిల్లాకు మొదటిస్థానం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్20,ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదొవతరగతి ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 99.29శాతం రాగా రెండవ స్థానంలో సంగారెడ్డి 99.09శాతం సాదించగా 73.97శాతంతో వికారాబాద్ చివరిస్థానంలో ఉందన్నారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తీర్ణతశాతం అధికంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యాసంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు మరమత్తులు చేపట్టాలి

మరిపెడ,ఏప్రిల్30,ప్రభాతవార్త:



మండలంలోని పురుషోత్తమాయగూడెం ఆకేరువాగు వద్ద గతంలో కురిసిన అకాల వర్షాలకు రోడ్డు ద్వంసమై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మరామత్తులు వెంటనే చేపట్టాలని లంబాడిల ఐక్యవేధిక రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆకేరువాగు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి వద్ద కంకర తేలిన రోడ్డును తాత్కాలికంగా బిటి రోడ్డు వేసి పూర్తిచేయాలని లేనియెడల రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. రోడ్డు ద్వంసమైన సమయంలో సంబందిత శాఖ వారు మోరం పోసి రోడ్డు వేశారని ఆ రోడ్డు కుంగిపోయి కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 16సార్లు ప్రమాదాలు జరిగాయని ఇంత జరిగినా అధికారులు చలించకపోవడం వారికి విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు రోడ్డు మరామత్తులు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని కోరారు. ఆయన వెంట లంబాడి ఐక్యవేదిక సభ్యులు ఉన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్30,ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో నెలకొన్న ఉద్రిక్తత వాతావరణాన్ని నిలువరించేలా చోరవ చూపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కేంద్రబలగాల మోహరింపుతో అడవి బిడ్డలు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారన్నారు. బలప్రయోగం ద్వారా కాకుండా చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యేలా కేంద్రం వ్యవహరించాలని ఆదివాసిల హక్కులను కాలరాయోద్దని అన్నారు. కేంద్రం మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపి ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలన్నారు. ఆయన వెంట తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్, భూక్య శ్రీనివాస్, కర్రె రమేష్, సూర్యప్రకాష్, సాయి తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి కేంద్రాలకు సెలవు నిర్ణయం సిఐటియు పోరాట ఫలితమే

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్30,ప్రభాతవార్త:



సిఐటియు పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా సెలువు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ, ప్రధాన కార్యదర్శి దార స్నేహబిందు అన్నారు. వారు మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ కాంతివెస్లీతో సిఐటియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునిత, ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు సమ్మక్కలు చర్చలు జరిపి మే నెలంతా సెలవు ప్రకటించే విధంగా కృషిచేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మే నెలంతా సెలువులు ప్రకటించాలని మార్చి 4న ప్రజావాణి ముట్టడి, మార్చి 17,18న 48గంటల ధర్నా, ఏప్రిల్ 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, ఏప్రిల్ 29న ములుగులో మంత్రి కార్యాలయం ఎదుట ధర్నా తదితర పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు నిర్ణయం ప్రకటించిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఐసిడిఎస్ 50సంవత్సరాల చరిత్రలో ఈ యెడాది మే నెలంతా సెలవు నిర్ణయిం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## సమసమాజ స్థాపనకై కృషిచేసిన కవి శ్రీశ్రీ

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్30,ప్రభాతవార్త: సమసమాజ స్థాపనకై నిరంతరం కృషిచేసిన మహాకవి శ్రీశ్రీ అని శుబోధయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకొని స్థానిక బ్యాంక్ కాలనీలోని సంస్థ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలను, ఆకలి కేకలపై ఎలుగేత్తిచాటిన కవి శ్రీశ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మదీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంకెపల్లి కీర్తనరెడ్డి, లక్ష్మికాంతారావు, బొడ్డుపల్లి వీరస్వామి, నర్సయ్యా, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరాగాంధీ మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషిచేశారని, ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ఎంతోమంది కృష్టపడి పనిచేశారన్నారు. ప్రతిగ్రామంలో ఇందిరాగాంధీ విగ్రహాన్ని నిర్మించుకొని స్మరించుకోవాలన్నారు. కొత్తపేట-గంధంపల్లిలో ఇందిరాగాంధీ విగ్రహ ప్రతిష్టకు నిర్ణయం తీసుకున్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌తోపాటు గ్రామ, మండలపార్టీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామునాయక్, గ్రామ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, దనసరి భద్రయ్య, పెరెల్లి నర్సయ్య, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రామ్మూర్తి, పెనుగొండ పుల్లయ్య, యాకుబ్, రవి, రాంకి, సతీష్, బాలకృష్ణ, సంతోష్, దుర్గారావు, సుక్కయ్య, రామయ్య, శ్రీను, రఘుపతి, సైదులు, వీరయ్య, గుర్వయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గార్ల ప్రభుత్వ డిగ్రీకళాశాలకు సైన్సు గ్రూపులు మంజూరు

గార్ల, ఏప్రిల్30 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వం సైన్సు( బి.జెడ్.సి, ఎంపిసి) గ్రూపులను మంజూరు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దాసు రాజు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. ఇంటర్‌మీడియెట్ పాసైన విద్యార్థులు గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుటకు అడ్మిషన్లు పొందాలని, అందుకు తల్లిదండ్రులు పిల్లలను ప్రొత్సహించాలని ఆయన కోరారు. ప్రభుత్వం దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇంటర్‌మీడియెట్ హల్‌టికెట్ నంబర్, ఆధార్ నంబర్‌తో లింకైన తమ మొబైల్ నంబర్, 10వ తరగతి మార్కుల జాబితా, కులం, ఆదాయ దృవీకరణ పత్రాలు, పాస్‌ఫోటో, సంతకం ఉండాలని, ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవడానికి డిగ్రీ కళాశాలలో సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు గమనించాలని సూచించారు. మండలంలోని పిల్లల తల్లిదండ్రులు, పెద్దలు, ప్రముఖులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించి కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. పూర్తి వివరాలకు 7780191642, 8885604892, 7382929811 సెల్ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# ప్రజా ప్రభుత్వంలోనే తొర్రూరును అభివృద్ధి చేస్తా

**మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ 3.50 కోట్లు మంజూరు**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం టీఎఫ్ఐడిసి నుండి రూ.3.50 కోట్ల నిధులను మంజూరి చేయించి బుధవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి చెరువు కట్టపై కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తొర్రూరు పట్టణ ప్రజలు ఆశించిన పెద్ద చెరువు కట్ట అభివృద్ధి కల



సాకారమైందని,ప్రజల ఈ దీర్ఘకాల కోరికను నెరవేర్చడానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మినీ ట్యాంక్ బండ్‌ను హైదరాబాద్ ట్యాంక్ బండ్ కు దీటుగా తయారు చేస్తామన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించి నిర్మాణం చేయకుండా వదిలేశారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మళ్ళీ నిధులు మంజూరు చేయించి నట్లు తెలిపారు.తొర్రూరు పట్టణానికి ఇది ఒక చారిత్రకమైందని, పట్టణ ప్రజల దీర్ఘకాల వాంఛను నెరవేర్చడం నా వ్యక్తిగత గర్వంగా భావిస్తున్నట్టు తెలిపారు.తన హాయంలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుపుతానన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ మండల అద్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి,డాక్టర్ పోనుగొట్టి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి,చావల బాపురెడ్డి,పెదగాని సోమయ్య,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,చితలూరి శ్రీనివాస్ గౌడ్,ధరావత్ సోమన్న,జలకం శ్రీనివాస్, తూనం శ్రావణ్ కుమార్,బిక్షం గౌడ్,అలువాల సోమయ్య, దొంగరి రేవతి శంకర్, రాజేష్, అనిల్, జలీల్, సురేష్,మహేశ్వరి,మహేష్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## 10వ తరగతి ఫలితాల్లో 95.62% ఉత్తీర్ణత

నెల్లికుదురు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండలంలోని వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 95.62% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రాందాసు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని 8ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు 346మందికిగాను 337మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.మండలంలోని కెజిబివి,ఆలేరు,నెల్లికుదురు,మునిగలవీడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు.కాగ మండలంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థిని నందినికి 573 మార్కులతో మొదటిస్దానంలో జి స్ఫూర్తి 565, బి శ్రీవిద్య 563 మార్కులతో ద్వితీయ,తృతీయ స్దానాలలో నిలిచారు. 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అధ్యాపక బృందాలను.95.62% ఉత్తీర్ణతకు కృషిచేసిన అయా పాఠశాలల ఉద్యాయులను అభినందించారు.

## నడిరొడ్డు బైక్‌ల పార్కింగ్‌లు

**ఇబ్బందులు పడ్తున్న బారీ వాహనాలు**

నెల్లికుదురు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదురు అంబేడ్కర్ సెంటర్లో నడిరొడ్లుపై బైక్‌లు పార్కింగ్‌లు చేస్తుండటంతో మూల మలుపు తిరగడానికి అటుగా వచ్చే బారీ వాహనాలు ఇబ్బందులు పడ్తున్నట్లుగా వాహనాల డ్రైవర్లో వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం నెల్లికుదురు అంబేడ్కర్ విగ్రహానికి వెనుకవైపుగా నెల్లికుదురు భస్టాండ్‌కు వెళ్ళేదారిలో రోడ్డుకు వివిద టీస్టాల్స్, పాన్‌షాపు వద్దకు వచ్చేవారే కాకుండా అసలు



ఏమి పనికివచ్చారో తెలియని బైపాస్ కోసం వచ్చే వారు సైతం రోడ్డుపై బైక్‌లను పార్కింగ్ చేసి గంటల తరబడి బైక్‌లు అక్కడే ఉంటుండంతో మహబాద్ జిల్లా కేంద్రం నుండి నెల్లికుదురు మీదుగా వివిద పట్టణాలకు వెళ్ళె బారీ వాహనాలు అంబేడ్కర్ విగ్రహం వెనుకనుండి తిరగాల్సి ఉంటుంది,ఈ క్రమంలో అక్కడ బైక్‌లు,చిన్న వాహనాలు పార్కింగ్ చేసి ఉండటంతో ఇబ్బందిగా మారుతుంది.ఇలా పలుసార్లు జరుగుతునే ఉన్నా నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో వాహన ఛోదకులు ఇంక ఇంకా అన్నట్లుగా అంతా నాయిష్టం,బైక్‌ను ఎక్కడైనా నిలుపుకుంటా అడిగే వారెవ్వరూ..అనే రీతిలో రోడ్డు మద్యలా పార్కింగ్ చేసె పరిస్దితి ప్రస్తుతం నెలకొంది.ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి అప్రదేశాల్లో రొడ్డుపై బైక్‌లు పార్కింగ్ చేయకుండా,నియింత్రించే వరకు సాయిత్రం వేళ పోలీసు పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇళ్ల సర్వేను అధనపు కలెక్టర్ పరిశీలించిన

చిన్నగూడూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల రీ సర్వేను మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో బుధవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మండలంలో మొత్తం 286ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను అధికారులు ఏ విధంగా చేస్తున్నారో స్వయంగా వెళ్లి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలపరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువవికాసం పథకానికి ఎన్ని ధరఖాస్తులు వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతని వెంట మండల అభివృద్ధి అధికారి రామారావు, చిన్నగూడూరు గ్రామపంచాయతీ అధికారి సోమన్న తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

తొర్రూరు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణంలో విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు బుధవారం శంకుస్థాపన చేవారు.ఈ సందర్బ:గా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర వశిస్తారని,విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయుల సేవలను గౌరవించాల్సిన బాధ్యత మందరిపై ఉందన్నారు.విశ్రాంతి పొందిన విశ్రాంత ఉద్యోగులు సౌకర్యార్థం ప్రత్యేకంగా నిర్మించబడుతున్న ఈ భవనం,వారికి ఒక ప్రశాంతమైన వేదికగా మారుతుందని,మిత్ర సమ్మేళనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఆత్మీయ సదస్సులు నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బచ్చయ్య,విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య,జిల్లా కార్యదర్శి వి.సోమయ్య,మండల అధ్యఓఉడు ఇట్టే సోమారెడ్డి,ప్రధాన కార్యదర్శి యాకూబ్,కోశాధికారి విజయ్ కుమార్,నాయకులు వెంకట్ రెడ్డి,విశ్వనాథ్ చారి,రాజా లింగం,బాలాజీ నాయక్,నరసయ్య,సోమయ్య కోటయ్య,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌గా వరుణ్ సందేశ్

చిన్నగూడూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదొవతరగతి ఫలితాల్లో చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గాడిపెల్లి వరుణ్ సందేశ్ 571మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచారు. పాఠశాలలో 46మంది విద్యార్థులకు గాను 46మంది ఉతీర్ణత సాదించారు. అదేవిధంగా మండలంలోని జయ్యారం పాఠశాలకు చెందిన జాటోత్ శైలజ 566మార్కులు సాదించింది. జయ్యారం పాఠశాలలో 38మంది విద్యార్థులకు గాను 38మంది ఉత్తీర్ణత సాదించారు. చిన్నగూడూరు కస్తూర్భ పాఠశాలకు చెందిన దేవిప్రియ 562మార్కులు సాదించిందని జిల్లాలోని అన్ని కస్తూర్భా పాఠశాలల కంటే చిన్నగూడూరు కస్తూర్భా పాఠశాలకు చెందిన విద్యార్థి టాపర్‌గా నిలిచిందని పాఠశాల ఎస్.ఓ లలిత తెలిపారు. మొత్తంగా మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాదించినట్లు మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ తెలిపారు.

## పది ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం

నరసింహుల పేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. బుధవారం పరీక్ష ఫలితాలు వెలువడిన సందర్భంగా పిఆర్టియు టీఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంలోని మొదటి స్థానం సాధించేందుకు కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ ,గీతా, కళ్లెం వెంకట్ రెడ్డి, నరసింహులపేట ప్రధాన కార్యదర్శి కొండా సంజీవ, మండల బాధ్యులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఏఎన్ఎం మృతి

నర్సింహులపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



తర్వాత వామ్తండలంలోని పెద్దనాగారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న బంటు ఈవ(55) అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.గత పది సంవత్సరాలుగా పెద్దనాగారం గ్రామంలో సేవలందిస్తున్న ఈవ మృతి చెందడంతో తోటి సిబ్బంది కన్నీరు మున్నీరయ్యారు.మృతి చెందిన ఈవకు ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.

## జ్ఞాపకార్థం గ్రామస్థాయి క్రీడలు

చిన్నగూడూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన జంపాల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు జంపాల చక్రధర్ బుధవారం గ్రామస్థాయి క్రీడలను నిర్వహించారు. మనం ఏ స్థాయిలో ఉన్నా కన్నతల్లిదండ్రులను మరువవద్దని మరోమారు గుర్తుచేస్తూ తండ్రి జ్ఞాపకార్థం చక్రధర్ క్రీడలను నిర్వహించాడు. డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, చిన్నగూడూరు మండల విద్యాధికారి రవికుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.ఈ క్రీడల్లో గ్రామంలోని యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. క్రీడలకు న్యాయనిర్ణేతలుగా చిన్నగూడూరు పాఠశాల పి.డి జక్కి నాగేశ్వర్, గంగాధరి బాలమల్లు, గాడిపల్లి అనిల్‌లు వ్యవహరించారు. గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*
కాకతీయ యూనివర్సిటీలో పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె బుధవారం 9వరోజు కేయూ పరిపాలన భవనం ముందు కొనసాగింది. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రగతి



మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 927మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి నూతన రిక్రూట్మెంట్లో అధిక ప్రాధాన్య ఇచ్చి పార్ట్ టైం అధ్యాపకుల కుటుంబాలలో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, డాక్టర్ జోష్న, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ సాహితీ, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ఎం జోష్న, డాక్టర్ వాణి, డాక్టర్ హరి శంకర్, డాక్టర్ సదానందం, డాక్టర్ దేవేందర్, డాక్టర్ సుమలత, డాక్టర్ వీణ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు ఎత్తుకున్న మహిళా పార్ట్ టైం అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఓయూ పరిపాలన భవనం ముందు బుధవారం బోనాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు



మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీల్లో పని చేస్తున్న 927 మంది పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాలీ చేపట్టి పరిపాలన భవనం ముందు వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి మానవతా దృక్పథంతో ఆలోచించి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మయూరి, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ హరికుమార్, డాక్టర్ సుభాష్, డాక్టర్ సురేష్ లతోపాటు దాదాపు 100మంది పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు సకాలంలో నిర్వహించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*
డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని పి.డి.యస్.యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు డిమాండ్ చేశారు. బుధవారం కె.యు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రన్ కు పి.డి.ఎస్.యు. బృందం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి,బి.నరసింహారావు



మాట్లాడుతూ కె.యు.పరిధిలో డిగ్రీ 2,4,6సెమిస్టర్ పరిక్షలు దఫ దఫాలుగా వాయిదా వేయడం జరుగుతుందని, దీని మూలంగా విద్యార్థులకు పీజీ, లాసెట్,బి.ఎడ్ లాంటి అనేక ఎంట్రన్స్ కోర్సులకు పరీక్షలు రాసుకునే అవకాశం లేకుండా పోతున్నదని, దీనితో ఫైనల్ ఇయర్ విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గతనాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సమ్మెబాట పట్టాయని, ప్రభుత్వాల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు పరీక్షలు నిర్వహించలేమని చేతులెత్తేశారని తెలిపారు. దీని మూలంగా ప్రభుత్వం, ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల నడుమ విద్యార్థులు నలిగిపోతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యను పరిష్కరించి డిగ్రీ విద్యార్థులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మే మొదటి వారం లో డిగ్రీ పరీక్షలు నిర్వహిస్తామని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు అనూష, గణేష్, సహాయ కార్యదర్శి యాదగిరి, శ్రీజ, సాధన యూనివర్సిటీ నాయకులు చారి, లోకేష్, వినయ్, వంశీ పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

*హసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త.*
బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో హసన్ పర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి తెలిపాడు. మండల కేంద్రంలోని హసన్ పర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థిని రెబ్బ హాస్య శ్రీ సాయి 552 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అదే విధంగా దేవన్నపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన వై శ్రావ్య 562 మార్కుల సాధించినట్లు ఆయన తెలిపాడు. మండల వ్యాప్తంగా 662 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 600 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగిందని ఆయన తెలిపాడు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యకు ఘనసన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*
కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం మధ్యాహ్నం సాంకేతిక సంఘం ఆధ్వర్యంలో యూనియన్ ఆఫీసులో కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాంకేతిక సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తోట రాజయ్య గారి సేవలు మరువలేని వని 40 సంవత్సరాల పాటు యూనివర్సిటీలోనే తన జీవితాన్ని గడిపాడు ఫైనాన్స్ ఆఫీసర్గా 5సంవత్సరాలు చేశాడు రాజయ్య అటెండర్ నుండి ప్రొఫెసర్లతో చాలా మర్యాదగా ఉండేవారు ఏ ఒక్కరిని బాధపెట్టే వారు కాదని తెలిపారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ ఆఫీసర్ రాజయ్య మాట్లాడుతూ 40సంవత్సరాల పాటు ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొన్నానని నా యొక్క ఎదుగుదలలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు నడిచాను టీచింగ్ నాన్ టీచింగ్ సహకారంతో ఇన్ని సంవత్సరాలు విజయవంతంగా చేయగలిగానని తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాము, మెట్టు రవి, వై.రవికుమార్, వై బాబు, ప్రేమ్ సాగర్, జహీర్, కే చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.






## ఏజెన్సీ ప్రాంతంలో మొదటి సారి పదిలో...

### వంద శాతం ఉత్తీర్ణత

*కొత్తగూడ ఏప్రిల్ 30 ప్రభాత వార్త*
ఏజెన్సీ ప్రాంతంలో పదోతరగతి వార్షిక ఫలితల్లో... కొత్తగూడ మండలం మొదటి సారి.. వంద శాతం ఉతిర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ బుధవారం తెలిపారు.



మండలంలోని మొత్తం ఎనిమిది ఉన్నత పాఠశాల్లాలో జడ్పీహెచ్ఎస్ పోగుళ్లపల్లి 28, జెడ్పి హెచ్ ఎస్ ఎదుళ్లపల్లి వీ8, జడ్పీ హెచ్ ఎస్ ఓటాయి 03, కేజీబీవీ పోలారం 31, కొత్తగూడ గిరిజన ఆశ్రమ క్రీడా బాలుర పాఠశాల లో 28, కొత్తగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల 32, సాదిరెడ్డి పల్లి ఆశ్రమ పాఠశాల 22, గాంధీనగర్ గురుకుల పాఠశాల 86 మొత్తం 238 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయగ వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలోని గాంధీనగర్ గురుకుల పాఠశాలకు చెందిన బాలిక విద్యార్థులు నూనవత్ రుద్రమ్మ 552, మార్కులు, బోడ లిఖిత 549 మార్కులు సాధించి మండల మొదటి, రెండవ స్థానాలు, కొత్తగూడ క్రీడా పాఠశాల విద్యార్థ సపవత్ అజయ్ 547 మూడవ స్థానం, కేజీబీవీ పోలారం పాఠశాల కు చెందిన గుగులోత్ రాగవి 531 మార్కులు సాధించి నాల్గవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మొదటి సారి కొత్తగూడ వంద శాతం రావడం, అదేవిధంగా రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా మొదటి స్థానం రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, కష్ట పడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఎంఈఓ లక్ష్మి నారాయణ అభినందించారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా

### మండల టాపర్గా తీగలవేణి విద్యార్థిని

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*
ఈసారి ఎస్ఎస్సి ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల హవా నెలకొంది. గత మార్చి మాసంలో జరిగిన ఎస్ఎస్సి వార్షిక పరీక్షలకు మండలంలోని 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 488 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 486 మంది ఉత్తీర్ణత సాధించారు. తీగలవేణి జెడ్పీ హైస్కూల్కు చెందిన బాదావత్ పరమేశ్వరి 579 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన వారిలో బాలికలే ఎక్కువగా ఉన్నారు. ఫెయిలైన ఇద్దరు విద్యార్థులు కూడా బాలురే కావడం గమనార్హం. పొనుగోడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ శివాని 572 మార్కులతో, మర్రిమిట్ట జ్యోతిబాపూలే గురుకులం విద్యార్థిని జి దివ్య 567 మార్కులతో ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా దామరవంచ గిరిజన గురుకులం విద్యార్థి బి ఉదయ్కిరణ్ 561 మార్కులతో, గూడూరు బాలికల ఎహెచ్ఎస్ విద్యార్థిని ఎల్ రాధిక 559 మార్కులతో స్కూల్స్ టాపర్లుగా నిలిచారు. ఇదిలా ఉండగా గూడూరు అరవింద విద్యాలయం నుండి 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన చెల్పూరి విఘ్నేశ్వర్ 577 మార్కులతో మండలంలో ద్వితీయస్థానంలో నిలిచాడు. మరో విద్యార్థిని అంబటి స్ఫూర్తి 569 మార్కులతో పాఠశాల ద్వితీయ ర్యాంకర్గా నిలిచింది. ఎస్ఎస్సి పరీక్షల ఫలితాల వివరాలను ఎమ్మీఓ రవికుమార్ పత్రికలకు విడుదల చేసారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.





# టెన్త్ ఫలితాల్లో జిల్లా మూడవస్థానం

**- ఫలించిన విజయోస్తు లేఖ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



__*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*__

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఒకప్రకటన లో తెలిపారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరిని, అలాగే కష్టపడి చదివి ఉత్తిర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం విజయోస్తు కార్యక్రమంతో పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. 98.81శాతంతో ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రంలో జిల్లాకు మూడవ స్థానం దక్కిందన్నారు. ఫలితాల్లో బాలికలదే హవా అని...ఉత్తీర్ణతలో బాలురు 98.40శాతం, బాలికలు 99.20శాతం సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించేందుకు జిల్లా విద్యశాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాగా కృషి చేశారని ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరీక్షలకు సంబందించి జారీచేసే ప్రతీ ఆదేశాన్ని పక్కాగా అమలు చేశారన్నారు. విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్‌కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దామ్మన్నారుప్రత్యేక తరగతుల తో పాటు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్‌లో అయితే కాస్త వెనుకబడి ఉంటారో అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టిపెట్టి ఆయా సబ్జెక్ట్ లో వారికి పట్టు వచ్చేలా చూసామన్నారుసబ్జెక్టులన్నీ రివిజన్‌తోపాటు శిక్షణ, పరీక్షలు నిర్వహించి...వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టు వారీగా రివిజన్ చేయించి..వారి సందేహాలను నివృత్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రతీక్షణం పరిశీలించారన్నారు. వెనకబడిన విద్యార్థులు సైతం చదువులో రాణించి వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా పక్కా ప్రణాళిక తో విద్యార్థులను సన్నద్దం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యాసంవత్సరం ఆరంభం నుంచే విజయోస్తు కార్యక్రమాన్ని రూపొందించి..విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని..తొందరగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనంచేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి.. స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించేలా ఉపాధ్యాయులకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు పదవ తరగతి విద్యార్థులపైన కలెక్టర్ స్పెషల్ ఫోకస్ అకాడమీక్ ఆరంభం నుంచే పదవ తరగతి విద్యార్థుల మీద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ద వహించారు సిలబస్ ఎంతవరకు అయ్యింది అని ఎప్పటికప్పుడు జూమ్ మీటింగ్ ద్వారా కలెక్టర్ సమీక్షించేవారు వెనుకబడిన విద్యార్థుల మీద దృష్టి పెట్టారు. ప్రతీ నెల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకునేవారుఅలాగే విజయోస్తు స్మార్ట్ మెటీరియల్ పేరు తో గణితం పుస్తకాన్ని ప్రతీ పదవ తరగతి విద్యార్థికి అందించారుప్రతీ విద్యార్థినిని ప్రతీ ఉపాధ్యాయుడు దత్తత తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ప్రతీమండలంలో ప్రేరణ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి.. తానుకూడా పాల్గొని విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణుల ద్వారా ప్రోత్సహించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పదవ తరగతి పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు ఎలా సాధించాలి అనేదానిపై ప్రతీవిద్యార్థికి పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను అందించారు. పదవ తరగతి విద్యార్థులతో ఎప్పటికప్పుడు పాఠశాల లను సందర్శించి ముఖాముఖీగా ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకునే వారు జిల్లా లో ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించారు.

**- కలెక్టర్‌ను కలిసిన విద్యాశాఖ అధికారులు..:**

పదవ తరగతి ఫలితాల్లో మూడవ స్థానం జిల్లా కి వచ్చినందున జిల్లా విద్య శాఖ అధికారులు క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి స్వీట్‌లు అందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయోస్తు సంబరాలను మే 2న నిర్వహించనున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు.


# పదవీ విరమణ తప్పనిసరి

**-జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్**

__*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*__

ప్రభుత్వ ఉద్యోగులందరికి పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా పోలీస్‌శాఖలో పదవీ విరమణ పొందిన ఏఎస్సై భూక్య కిషన్, ఏఎస్సై సోమ కుమారస్వామి, హెడ్‌కానిస్టేబుల్ స్వర్ణపాక పాపయ్య, ఏఎస్సై మహ్మద్ అహ్మద్, ఏఎస్సై పెద్దిరెడ్డి రమేష్‌లను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అధికారులు తమ జీవితంలో ముఖ్యమైన భాగాన్ని పోలీస్ శాఖకు అంకితం చేశారన్నారు. వారు నూతన అధికారులకు ప్రేరణగా నిలిచార న్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, సుఖంగా జీవించాలని, కుటుం బంతో ఆనందంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. డిఎస్పిలు తిరుపతిరావు, గంద్రాతి మోహన్, విజయ్ ప్రతాప్, సిఐలు నరేందర్, సర్వయ్య, సత్యనారాయణ, ఆర్.ఐలు నాగేశ్వర్‌రావు, అనిల్, ఇతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# జిల్లా కలెక్టర్‌చే రావి మొక్క నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య



__*నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*__

నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మండల తాహసిల్దార్ రాజకుమార్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిద్య అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య జిల్లా కలెక్టర్ సత్యశారదా చేతుల మీదుగా రావి మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడకు పశువులకు పక్షులకు చెట్లే జీవనాధారమన్నారు. స్వయం కృషితో కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు తను నాటుతూ ఇతరులతో నాటించినవి మొక్కలకు సంరక్షణ చేసి నీళ్లు పోసి చెట్లను పెంచడం భవిష్యత్ తరాలకు ఉపయోగప డడానికి మంచి నిర్ణయం తీసుకు న్నారని సమ్మయ్యను అభినందించారు. నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కంఠమేశ్వర స్వామి బోనాలు జయప్రదం చేయండి

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్**

నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నర్సంపేట మండలం ఇటుకాపల్లి గ్రామంలో మే 9 నుండి 19వరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ కంఠమేశ్వర స్వామి బోనాల పండుగను జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఇటుకాలపల్లి గ్రామంలోని శ్రీ కంఠమేశ్వరుని ఆలయం ఆవరణలో బోనాల పండుగ కరపత్రంను బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దేవుడయినా శ్రీ కంఠమేశ్వర స్వామి సూరమాంబ దేవి కళ్యాణ మహోత్సం సందర్భంగా మే9న ఉదయం గౌడ కులస్తులకు మాలాధారణ, సాయంత్రం పటం పూజ, 10న గ్రామంలోని దేవతలకు ప్రత్యేక పూజలు, 11న జలంభిందెల కార్యక్రమం, 12న సాయంత్రం బోనాలు, రాత్రి శ్రీ కంఠమేశ్వరుని కళ్యాణం, 13న బలిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ కంఠమేశ్వరుని కళ్యాణంతోపాటు శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి, జమదగ్నిల పండుగ నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొని బోనాల పండుగను జయప్రదం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోట్టు పెద్ద మనుషులు కట్ల సుధాకర్ గౌడ్, బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్, సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందం గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, కార్యదర్శి కక్కెర్ల కుమరస్వామి గౌడ్, కోశాధికారి తాళ్లపల్లి అశోక్ గౌడ్, నర్సంపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట సిఐగా రఘు

నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



నర్సంపేట సిఐగా లేతాకుల రఘు బుధవారం విధుల్లో చేరారు. ఇంతకాలం ఇక్కడ సిఐగా పనిచేసిన రమణమూర్తి వరంగల్ సిసిఎస్‌కు బదిలీకాగా సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న రఘును నర్సంపేట సిఐగా బదిలీ చేశారు. దీంతో సిఐ రఘు విధుల్లో చేరారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతుంది

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ఎలికేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన..**

మహదేవపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి కుటుంబానికి ఇల్లు మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలకు నివసించే కాలనీవాసులకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవని అందులో ముఖ్యంగా పేదలు నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతిబస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైనా పేద కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారని ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యుపిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్, బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాన్ని బలోపేతం చేయాలని అంగన్వాడి సూపర్‌వైజర్ జయరాణి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి టీచర్ అంగన్‌వాడి కేంద్రాలకు చిన్నపిల్లలు వచ్చే విధంగా చేయాలన్నారు. ప్రతి ఇంటికి పంపి పిల్లలు సెంటర్‌కు వచ్చేలా చేయాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సుశీల, లక్ష్మి, శ్రీదేవి, కృష్ణవేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భూ సమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించినదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, కలెక్టర్ డా. సత్యశారదలు పాల్గొని భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి అన్నారు. గ్రామాల్లో అన్ని భూములు ససమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఎంఆర్వో నుండి రాష్ట్ర రెవెన్యూ కమీషనర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని భూముల సమస్యల పరిష్కారం 80 శాతం తహసీల్దార్ వద్దనే పరిష్కరించబడుతాయని ఆర్డీవో 15 శాతం, కలెక్టర్ 5 శాతం బాధ్యతలు ఉంటాయని లావని పట్టాల భూములను సేధ్యం చేసుకొని రైతుకు హక్కులు కల్పిస్తామని అన్నారు. నామమాత్రము భూ సమస్యలు క్రమ పద్దతిలో పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, నర్సంపేట, నెక్కొండ, ఏఎంసి మార్కెట్ కమిటి చైర్మన్‌లు పాల్వాయి శ్రీనివాస్, రావుల హరీష్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆవుల చంద్రయ్య, ఆవుల శ్రీనివాస్, కుసుమ చెన్నకేశవులు, ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

**-పదో తరగతి పరిక్షా ఫలితాల్లో 95.98 ఉత్తీర్ణత శాతం**

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త





మార్చిలో జరిగిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో 95.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 74మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 73మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అడ్డగట్ల అక్షయ్ 577 మార్కులు సాధించారు. తోట రామ్‌చరణ్ 569 మార్కులు సాధించారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య తెలిపారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 41మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 5గురు ఫెయిల్ అయ్యారు. 36మంది విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించారు. కే.భవ్యశ్రీ 543 మార్కులు, వై.పూజిత 508 సాధించారు. 87.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి తెలిపారు. తొగర్రాయి హైస్కూల్‌లో 8మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7 ఉత్తీర్ణత సాధించారు. 87. 5 ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మీపురం హైస్కూల్‌లో 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7 ఉత్తీర్ణత సాధించారు. 78 శాతం ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు. నాచినపల్లి హైస్కూల్‌లో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15మంది ఉత్తీర్ణత సాధించారు. తిమ్మంపేట హైస్కూల్‌లో 9మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9మంది పాసయ్యారు. మహ్మదాపురం హైస్కూల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షలకు ఇద్దరు హాజరుకాగా ఇద్దరు ఉత్తీర్ణులయ్యారు.. మల్లంపెల్లి హైస్కూల్‌లో 19 మంది పరీక్షలకు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించి 538 గుజ్జుల సాయితేజ మార్కులు సాధించారు. మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 30మంది పదో తరగతి పరీక్షలు రాయగా 29మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొత్తంగా 95.98 ఎస్సెస్సీ ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థినులు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు కళాశాలలో పదో తరగతి విద్యార్థినులు మొత్తం 78 మంది విద్యార్థినులు ఉండగా నూరు శాతం ఫలితాలు సాధించారని 568 మార్కులతో ఎస్ శృతి మొదటి ర్యాంకు, జి సిరి 564 మార్కులతో రెండవ ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ తెలిపారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 49 మందికి నూరు శాతం ఫలితాలు సాధించారని హెడ్మాస్టర్ జే రుపారని తెలిపారు కాగా కోమటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 18 మందికి నూరుశాతం ఫలితాలు చిన్నముప్పారం జడ్.పి.హెచ్.ఎస్ లో 11 మందికి 10 మంది ఉత్తీర్ణులయ్యారని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు

## నేటి నుండే ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ల నిర్వహణ

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 30:*
హనుమకొండ జిల్లాలోని 14 మండలాల్లో, మండలానికి ఒక పాఠశాల చొప్పున 14 ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 9 వ తరగతి చదివే విద్యార్థుల కోసం, మే 1 నుంచి మే 15 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం 8.00 గంటల నుండి ఉదయం 11.00 గం. వరకు ఈ క్యాంప్ ఉంటుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలలో క్యాంపు నిర్వహించడం జరుగు తుందని, వాలంటీర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని, పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, ఇండోర్ క్రీడలు, పెయింటింగ్ !! డ్రాయింగ్, మ్యూజిక్ !! డాన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మరియు చేతివ్రాత నేర్పించబడును.ఈ క్యాంపును విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.సమ్మర్ క్యాంపు రిజిస్ట్రేషన్ కొరకు సంబందిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించ గలరని జిల్లా విద్యాశాఖ అధికారిణి డి వాసంతి కోరారు.

## ఉగ్రవాదాన్ని రూపుమాపాలి

### కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

*పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)*
పచ్చని ప్రకృతి రమనీయతతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహల్గాంలో జరిగిన దాడితో భయానక పరిస్థితులు నెలకొనేలా చేసిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యమత్యంతో జీవిస్తున్నారని, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు



పాలువంచుకుంటున్నారని తెలిపారు. ఆయా రాష్ట్ర, దేశాలకు చెందిన పర్యాటకులు పహల్గాంకు వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. కానీ ఇది ఓర్వలేని వారు ఉగ్రవాదులను ప్రేరేపించి.. పచ్చని కాశ్మీర్ లో అలజడి సృష్టించేందుకు దాడి చేయించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకొని.. ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఇండస్ వాటర్ ట్రీటీని వెనువెంటనే నిలుపుదల చేయడంతోపాటు క్రాస్ బార్డర్ టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. భారతదేశం శాంతిని కోరుకుంటుందని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాలన్నారు. భారత దేశంలో ఎప్పుడు ఉగ్రదాడి జరిగినా దాయది పాకిస్థాన్ హస్తం ఉందని తేటతెల్లమైందని అన్నారు. ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన బుద్ది చెప్పాలని అన్నారు. ఇప్పటికే ఆ దేశం ఆర్థికంగా చితికిపోయినా.. దేశాభివృద్ధిని వదిలేసి.. కేవలం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు.దేశ భద్రతను కాపాడాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, తమ పార్టీని బలోపేతం చేసుకోవడానికి మాత్రమే పనిచేస్తున్నదని ఆరోపించారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ

*పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)*
భగభగ మండుతున్న ఎండలకు గొంతులో కాసిన్ని మంచినీళ్లు పడితే ప్రాణం కాస్త కుదుటపడుతుంది. మరి చల్లని మజ్జిగ తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని భావించి పరకాల పట్టణానికి చెందిన అరుణ



ఫర్టిలైజర్, సంజయ్ మెడికల్ స్టోర్, గంగా వాటర్ ప్లాంట్ యజమానుల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించారు. బుధవారం అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికులకు, ఆర్టీసీ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ ఎండలకు ప్రయాణికులు ఆర్టీసీ కార్మికులు ఇబ్బంది పడకుండా అక్షయ తృతీయ పండుగ రోజు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. వేసవికాలం పూర్తయ్యే వరకు పరకాల పట్టణంలోని చలివేంద్రాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర ,ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు

## కొత్త బస్సులు ఏర్పాటు చేయాలి

### బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు మార్త బిక్షపతి

*పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)*
ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని బిజెపి పరకాల పట్టణ మాజీ అధ్యక్షుడు మార్త బిక్షపతి ప్రభుత్వాన్నిఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు, రాకపోకలు కొనసాగిస్తున్నారని దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. బస్సుల కొరత ఏర్పడటంతో ఉన్న బస్సు కిక్కిరిసి పోయిన జనంతో తల్లడిల్లి ఊపిరి ఆడక సొమ్మసిల్లి పోతున్నారని, వృద్ధులు, వికలాంగులు,



చంటి పిల్ల తల్లులు, పురుషులు బస్సులో ఎక్కువ రద్దీ ఉండటంతో సీటు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కు ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒక్కోసారి ఉన్న బస్సులు కూడా ఆపడం లేదని ఆయన తెలిపారు. బస్సులు లేకపోవడంతో ఉన్న బస్సుల్లో కూడా పరిమితికి మించి ప్రయాణికులు 170 మంది దాకా ఎక్కి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని దీని కారణంగా బస్సుల్లో ఊపిరాడని పరిస్థితి నెలకొందని అన్నారు. వెంటనే రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగుల మీద కూడా పనిభారం అధికంగా పడుతుందని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని భిక్షపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగులకు కడిపికొండలో ఇండ్ల స్థలాలు కేటాయించాలి : మారం జగదీశ్వర్

*ప్రభాతవార్త సుబేదారి:*
టీ ఎన్ జీ ఓస్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు అధ్యక్షతన పలివెల్పులలోని టీ ఎన్ జీ ఓస్ హౌసింగ్ సొసైటీ భవనంలో జరిగినది. సమావేశ ప్రారంభానికి ముందే హౌసింగ్ సొసైటీ నూతన కార్యాలయ భవనం ముఖ్య అతిథులు టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, టీ ఎన్ జీ ఓస్ కేంద్ర సంఘ మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, అన్నమనేని జగన్మోహన్రావు చేతుల



మీదుగా జరిగినది.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై నిత్యం పోరాడుతున్నామని, ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలను పలుమార్లు తీసుకువెళ్లామని,సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నామని, సమస్యల సాధన కొరకు కార్యాచరణ ఇప్పటికే ప్రకటించడం జరిగినదని పేర్కొన్నారు.కడిపికొండలో టీ ఎన్ జీ ఓస్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన స్థలంలో సభ్యులకు ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన కడిపికొండ స్థలాన్ని హౌసింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించేలా చూస్తామని, ఇప్పటికే ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని త్వరలోనే ఇండ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు.ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కడిపికొండ స్థలాల విషయం చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉందని కేంద్ర సంఘ నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి స్థలాలు కేటాయించేలా చూస్తామని పేర్కొన్నారు. కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. అన్నమనేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ హౌసింగ్ సొసైటీ కి పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో చాలామంది ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు లేవని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్లుఅశోక్, అంజాద్ అలీ, రత్న వీరాచారి,సదానంద రావు, శ్యాంసుందర్,కత్తి రమేష్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్,బూరుగు రవి,పోలు రాజు,కాజా షరీఫ్, శ్రీనివాస్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్,సారంగపాణి, మొయిజ్,లక్ష్మి ప్రసాద్, రాగి శ్రీను,జిల్లా నేతల మురళీధర్ రెడ్డి,ఫణి కుమార్ ,గాజె వేణు గోపాల్,చైతన్య,దశరథం,శ్రీనివాస్,సలీం,శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి,భగవాన్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి,రాజమోళి, సురేష్,అనిల్ రెడ్డి,రాజీవ్,ప్రణయ్,పృథ్వీ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం హామీమేరకు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె విరమణ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*
కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా గత 20సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిపై 170మంది పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1270మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల కాలంలో జారీ చేసిన జీవో నెంబర్ 21ప్రకారం తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో కొత్తగా రిక్రూట్మెంట్ చేపట్టాలని, భావించి విధివిధానాలు రూపొందించారు. దానిపై చాలా కాలంగా అన్ని అర్హతలు కలిగి ఉండి, కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేసిన తర్వాత మిగతా ఉద్యోగాలను భర్తీ చేపట్టాలని, ప్రభుత్వానికి అనేక వినతులు ద్వారా తెలియజేయడం జరిగింది. అనేక రూపాలలో నిరసనలు తెలుపడం జరిగింది దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీలో పనిచేస్తు న్నటువంటి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని వారు కోరిన రెగ్యులరైజేషన్ చేస్తామని, లేనిపక్షంలో వారికి యుజిసి పేస్కేల్స్ అమలుపరిచి వారికి సరైన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బుధవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని, యు జి సి పే స్కేల్స్ అమలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలుపుతూ 12వ రోజు జరుగుతున్న నిరవధిక సమ్మె టెంట్ వద్దకు వచ్చి తెలియజేసి సమ్మెను విరమింప చేశారు. కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ శ్రీధర్ కుమార్ లో, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ పి కరుణాకర్ రావు, డాక్టర్ టి ఆశీర్వాదం ,డాక్టర్ డి బిక్షపతి ,డాక్టర్ బొడిగె సతీష్, డాక్టర్ ఏటిబిటి ప్రసాద్, డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్, డాక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, డాక్టర్ జూల సత్యం , డాక్టర్ ఆరూరి సూర్యం, డాక్టర్ ఎల్ సూర్యనా రాయణ,డాక్టర్ రఘువర్ధన్ రెడ్డి, జే చందులాల్ ,డాక్టర్ ఎస్



శ్రీదేవి, డాక్టర్ అనిల్, డాక్టర్ స్వప్న, డాక్టర్ సాహితి, రంజిత్, డాక్టర్ ఆర్ డి ప్రసాద్ డాక్టర్ ఏ సునీత డాక్టర్ ఏ శ్రీలత డాక్టర్ కే భాగ్యలక్ష్మి,డాక్టర్ కవిత, డాక్టర్ రాజు, డాక్టర్ రమాదేవి తదితరులు వందమంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రూప్ రాజకీయాలు మానుకోవాలి.

## మాజీ ఎమ్మెల్యే కు ఉద్యమకారులు స్ట్రాంగ్ వార్నింగ్.

*శాయంపేట, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త)*

బిఆర్ఎస్ పార్టీకి వలసొచ్చిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు మానుకోవాలని జిల్లా, మండల ఉద్యమకారులు ఇమ్మడిశెట్టి రవీందర్, నిమ్మల మహేందర్, గుర్రం రవీందర్ అన్నారు. బుధవారం




మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ ఏజెంట్ మా ఏజెండగా ఒకే జెండా కింద గత 25 ఏళ్లుగా పార్టీ పిలుపు మేరకు పోరాటాలు చేసి ఎన్నో నిర్బంధాలతో కేసులపాలై పార్టీలో నేటికీ పని చేస్తున్నామని వెల్లడించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ సభ విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో నుండి కార్యకర్తలను ప్రజలను తరలించే క్రమంలో శాయంపేట లో మాజీ ఎమ్మెల్యే అనుచరులు ఏ గ్రామంలో మీటింగ్ పెట్టిన తొలి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్టీలో గ్రూపు రాజకీయాలు చేశారని పేర్కొన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను శాయంపేట కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ అడిగితే దాన్ని మనసులో పెట్టుకుని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ప్రకటన చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి గ్రూపు రాజకీయాలు మానుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమకారుల సత్తా ఏమిటో చూపిస్తామని మీడియా ముఖంగా హెచ్చరించారు. ఆనాడైనా ఈనాడైనా బిఆర్ఎస్ పార్టీ కోసం ఏ నాయకుడు ఉన్న వారి పిలుపుమేరకు పని చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గజ్జి శంకర్, సారయ్య, అరికిల్ల విజయ్, తరుణ్ గోపి, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

*ఏప్రిల్ 30, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి ఆడేపు వెంకటేష్ అధ్యక్షతన ఈరోజు ఏకశిలా పార్క్ బాలసముద్రం వద్ద వరంగల్ జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ కొరకై మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ముందుండి పోరాడిన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ దేశాయిపేట ఇండ్ల ముందు నిరాహార దీక్ష చేపట్టిన వారికి మద్దతుగా బీజేపీ మద్దతు ప్రకటించి ఈరోజు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలనీ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ కలలను నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ లను గత బిఆర్ఎస్ కేటాయించినా ఇండ్లు ఇవ్వలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు కావస్తున్న జర్నలిస్టులకు నీడ లేకపోయిందని విమర్శించారు. జర్నలిస్టులకు ప్రజాలకు ప్రతినిధులకు మధ్యగా జరిగే సమాచారాన్ని తెలియపర్చే వారు జర్నలిస్టులు వారికి పేపర్ సంస్థ నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబంతో జీవనాన్ని గడుపుతున్నారు. ఇంటి అద్దె కట్టలేక నాన్న అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అప్పుడున్న రాజకీయ పరిణామాలు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వలన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రభుత్వాలు ఏవి ఉన్నా జర్నలిస్టులను వాడుకోవడం ప్రభుత్వం పోయాక మళ్ళీ వచ్చిన ప్రభుత్వం అదే తరహా జర్నలిస్టులను వాడుకుంటూ గత ప్రభుత్వాల మాదిరిగానే చేస్తూ ఉండడం అనవాయితిగా మారింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వం చేస్తోంది, ఇప్పడి లబ్ధి దారులకు ఇండ్లు ఇయ్యక పోవడం వలన శిథిలావస్థకు చేరుతుతున్నాయి. అసాంఘిక కర్యకలాపాలకు అడ్డాగా మారి జూదలకి, వ్యభిచారులకు ఆశ్రయం ఇస్తూ, తలుపులు, కిటికీలు, కరెంటు వైర్లు,నీటి పైపు లైను, ట్యాంకులు అన్ని ధ్వంసం చేశారు. తూర్పులో శాసనసభ్యులుగా ఉన్న మంత్రి కొండా సురేఖ ఎన్నోసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పర్యటించినప్పటికీ జర్నలిస్టులపై అనుకూల భావన లేనట్లు కనిపిస్తుంది. అదే నిజమైతే గత ప్రభుత్వంలో భూమి కేటాయింపు నిధుల కేటాయింపు శంకుస్థాపన ప్రారంభోత్సవం ఏ రకంగా చేశారు దీనిని ప్రభుత్వాలు దేనికోసం నిర్మించాయి. సదరు పాలకులు గమనించాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం సబబేనా అంటూ వరంగల్ తూర్పులో వర్కింగ్ జర్నలిస్టులు నిరాహార దీక్షలు చేపట్టారు. సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే నగర నడిబొడ్డున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాపాలన ప్రభుత్వం స్పందించి తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు త్వరగా కేటాయించాలని కోరారు.12 ఏప్రిల్, 2021 రోజున వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం డబల్ బెడ్రూంలు భూమి పూజ చేసిన అప్పటి మంత్రివర్యులు కేటీఆర్.. రెండు ఏండ్లలో 12 కోట్లు ఖర్చు పెట్టి, మొత్తం మూడు ఎకరాల భూమిలో, రెండు ఎకరాల్లో మొత్తం 9 బ్లాకులు కలిపి 200 డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి చేసిన అప్పటి తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, తేదీ 17 జూన్, 2023 నాడు నిర్మాణం పూర్తి చేసిన డబల్ బెడ్ రూం లు, అట్టహాసంగా ప్రారంభం చేసి, ఆరుగురు జర్నలిస్టులకు గృహ ప్రవేశం, జర్నలిస్ట్ ల కాలనీ, జర్నలిస్టుల కొరకు అని పేర్కొన్న అప్పటి ప్రభుత్వం. రెండు ఏండ్లుగా నిరుపయోగంగా ఉండటం వలన చాలా వరకు కిటికీలు, ఎలెక్ట్రిక్ పరికరాలు, డోర్ లు, పైపులు ధ్వంసం అయ్యాయి. వాటర్ ఇంటెక్స్ ట్యాంక్ లు మాయమయ్యాయి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన తీరు కనిపిస్తుందని అన్నారు. వరంగల్ జర్నలిస్ట్ ఐకాస ప్రధాన డిమాండ్లుఅర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలి.జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ( రిబీళీ) పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో (రిబీళీ) పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని అలాగే పలు డిమాండ్లతో వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారికి భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ !! ప్రింట్ మీడియా మిత్రులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పూర్వ జిల్లా అధ్యక్షులు చాడ శ్రీనివాసరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, కార్పొరేటర్ చాడ స్వాతి, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

## ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి, సాయంత్రం 25 మంది విద్యార్థులకు



థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ టాప్566 సాధించిన విద్యార్థినికి అభినందనలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం లోని ప్రభుత్వ, ప్రభుత్వామోధిత పాఠశాలల విద్యార్థులు బుధవారం రోజున విద్యాశాఖ ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి వి పావని తెలిపారు. వారు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో మొత్తం 256 మంది గాను 255 మంది పరీక్షలకు హాజరు కాగా 254 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. మండలం మొత్తం 99.60 శాతం ఫలితాలు పొందినట్లు చెప్పారు. కాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ముల్కనూర్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి లో చక్కటి మార్కులతో విశేష ప్రతిభను కనబరిచారు. అలాగే చిగురుమామిడి, రేకొండ ,బొమ్మనపల్లి, సుందరగిరి ,నవాబుపేట, ఇందుర్తి ,ముది మాణిక్యం, , .అభినందించారు.

# పదవి విరమణ అధికారులకు ఘనంగా వీడ్కోలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో పనిచేసి బుధవారం పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ అడిషనల్ డీసీపీగా పనిచేసిన ఏ. లక్ష్మీ  ్మనారాయణ , సీసీఎస్ ఏసీపీగా విధులు నిర్వహించిన పి. కాశయ్య, కరీంనగర్ ఎస్బీలో పనిచేసిన ఎస్సై వి. వెంకట్ రెడ్డి , ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వహించిన ఏఆర్. ఎస్సై వి. బాలరాజు లు ఉన్నారు. వీరంతా కలిసి పోలీసు శాఖకు సుదీర్ఘకాలం పాటు విశేషమైన సేవలు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని అన్నారు. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని ఆయన కొనియాడారు. ఇంతకాలం వారు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఇతర ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పాత్ ఫైండర్ విద్యార్థుల ప్రతిభ

ఐనవోలు,ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాల్లో పాత్ ఫైండర్ పాఠశాల విద్యార్థులు ఆర్.జ్యోతి 572/600,ఈ.అక్షి త 567/600,జి. సంజయ్





563/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సా ధించినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండి సుభానుద్దీన్ బుధవారం తె లిపారు.ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాల నుం డి మొత్తం 31 మంది విద్యార్థులు హాజరై కాగా 13 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో పాఠశాల మొత్తం 100!! ఉత్తీర్ణత సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచా రని తెలిపారు.ఈ సందర్భంగా ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను పాఠశాల యజమాన్యం డైరెక్టర్ వెంకటేశ్వరరావు,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

## పది ఫలితాల్లో శారదా విద్యార్థుల ప్రభంజనం

పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)

పదవ తరగతి ఫలితాలలో పరకాల పట్టణానికి చెందిన శారద గురుకుల విద్యాలయం ఉన్నతపాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా శారదా గురుకుల విద్యాలయం పాఠశాల నిలిచింది. కోనూరు వర్షిత 580, మార్క



మంజునాథ్ 570, తోట వైష్ణవి 565, గ్నడ్డ శ్రావణ్ కుమార్ 556, ఇప్ప సాయి చరణ్ 548, రావుల రణధీర్ 548 మార్కులు సాధించారు. మరో 60 మంది 500 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సన్మానించి ,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే నెంబర్ వన్ పాఠశాలగా నిలవడం జరిగిందని తెలిపారు.ఇలాగే ప్రతి ఏటా విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు మెలైన ఫలితాలు సాధిస్తూ తమకు తామే సాటిగా నిలబడుతున్నామని చెప్పారు.విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఎస్సి లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ఐనవోలు,ప్రభాతవార్త






పదవ తరగతి ఫలితాల్లో ఐనవోలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయ విద్యార్థినిలు ఎన్.సిరి 569 /600,బి. శ్రీనిధి 549/600, జీ.ప్రణవి 537/600, డి.రశ్మిత 523/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సా ధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ కోటగిరి సునీత బుధవారం తెలిపా రు.కాగా పాఠశాల మొత్తంలో సగానికి పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించినట్లు పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ సునీతతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

## పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ మేరీస్ ప్రతిభ

హసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో గల సైట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మండలంలో





ముందు వరుసలో ఉన్నారు. 33 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అంతేకాకుండా కాసుల రజనీగంధ 563 మార్కులు, వీసం అదితి రెడ్డి 560 మార్కులు, పోలు సాత్విక 559 మార్కులు సాధించి పాఠశాల సత్తాను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 33 మంది పాసై 100!! ఫలితాలను సాధించడమే కాకుండా, 90 శాతం మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావడం సంతోషదాయకమని, ఇందుకు, సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశాడు. అదేవిధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించాడు.

## పదవ తరగతి ఫలితాలలో ఆర్బిట్ ప్రభంజనం

హసన్ పర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త.

ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని




ప్రిన్సిపల్, కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపాడు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో ఎం. వినీల్ రెడ్డి 581,టి. సంజనా రెడ్డి 580, ఏ. విశాల్ రెడ్డి 573, ఐ. వర్షిత్ 571 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపాడు.120 మంది విద్యార్థులలో 90 మార్కులు కి పైగా ఇంగ్లీషులో 68, సైన్స్ లో 63, మ్యాథమెటిక్స్ లో 47, సోషల్ లో 40, తెలుగులో 30 మరియు హిందీలో 14 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి డైరెక్టర్ శ్రీమతి హారిక భగవాన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో రాయపర్తి సోషల్ వెల్ఫేర్ విజయకేతనం

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30

100!! ఫలితాలను సాధించిన విద్యార్థులు.విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం. రాయపర్తి: ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ పాఠశాలల్లోని 80 మంది విద్యార్థినీలకు గాను 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 100!! ఫలితాలను పొందారు. పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను జీ వైశాలి 546 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జి వైష్ణవి 541/600, పి వైష్ణవి 540/600, బి.సనశ్రీ 535/600 .డి వర్షిని తేజ 533/600, కే వైష్ణవి 528/600 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్స్ను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. దీంతోపాటు 500 మార్కులకు పైగా 24. మంది విద్యార్థులు ఫలితాలను సాధించారన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100!! ఫలితాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత అభినందనలు తెలియజేశారు.







## శ్రీ మహాత్మా హైస్కూల్లో టెన్త్ క్లాస్ ప్రభంజనం మండల్ సెకండ్ ర్యాంక్

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30



రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మా హై స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో 100కు 100!! ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు బి ప్రకాష్ (600/554), బి రాజశేఖర్ (600/544) ఏ అశ్విత (600/536), పి శివాని(600/525), టీ పూజిత,600/506),రి అభినయ్ (504/600), శ్రీ మహాత్మా హైస్కూల్లో మంచి ఉత్తీర్ణతను కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సరికొండ శ్రీనివాస్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు. మా శ్రీ మహాత్మా హై స్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం కుంట సరిత రమేష్ చైర్మన్ గార్లు శుభాభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు

ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం) ఏప్రిల్ 30 :

ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులు 83.33!! ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ ఒక ప్రాకటన లో తెలిపారు. బాలికల్లో 90.9!!, బాలురలో 76.9!! ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల విద్యార్థిని గుర్రం నందిని ప్రథమ స్థానం (522/ 600 ) పుల్యాల శిరోమణి ద్వితీయ స్థానం (466/600) సాధించారని తెలిపారు. కుమారి నందినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు

## పదవ తరగతి పరీక్షా ఫలితాలను హనుమకొండ జిల్లా విజయకేతనం

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 30 :

ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో హన్మకొండ జిల్లా విజయకేతనం ఎగురవేస్నిది. గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలకు రిజిస్టర్ చేసుకున్న మొత్తం 12010 మంది విద్యార్థుల్లో 12007 పరీక్షకు హాజరయ్యారు. వీరిలో బాలికలు 96.73!! మరియు బారులు 95.59 !! మొత్తం పై జిల్లాలో 96.13!! ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 57 ప్రభుత్వ పాఠశాలలు మరియు 83 ప్రైవేట్ పాఠశాలలు, మొత్తం 140 పాఠశాలల్లో 100!! ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 100!! ఉత్తీర్ణత సాధించారు. అలాగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 : 30 వరకు జరుగుతాయని, పరీక్షా రుసుము చెల్లించడానికి చివరి తేదీ మే 15 అని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

**వరంగల్ - నిజామాబాద్ రూట్‌లో డీలక్స్ బస్సులపై ప్రత్యేక రాయితీ**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

ఏప్రిల్ 30, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

ఆర్టీసీ ప్రయాణికులకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ శుభవార్త తెలియజేస్తుందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయ భాను ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి) నిర్ణయించిన ప్రకారం, వరంగల్ - నిజామాబాద్ మార్గంలో నడుస్తున్న డీలక్స్ సర్వీసులపై టికెట్ ధరలో 10!! రాయితీను రేపటినుండి అందిస్తున్నట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ శ్రీ డి. విజయ భాను తెలిపారు.ఈ ప్రత్యేక ఆఫర్ ల్మే 1 2025 నుండి అమలులోకి వస్తూ, ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం అని అన్నారుప్రయోజనాలు:టికెట్ ధరపై 10!! తగ్గింపు, హాయిగా, సురక్షితంగా ప్రయాణం.ఆధునిక సౌకర్యాలతో కూడిన డీలక్స్ బస్సులు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి అని అన్నారు.టి జి ఎస్ ఆర్ టి సి మీ విశ్వాసానికి చిరునామా అని

